# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

## కళ్ళున్న కబోధులు వైసీపీ మూకలు

కూటమి విజయాల పరంపరకు గుడ్లు తేలేస్తున్న నేతలు

విధ్వంసకర వ్యూహంతో పెట్టుబడులపై విష ప్రచారం

8



## గణతంత్రమా వర్ధిల్లు!

గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం ఉండవిల్లిలోని నివాసంలో ఆదివారం సీఎం చంద్రబాబు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకు ముందు ఆయన జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. సీఎంతోపాటు ఆయన సతీమణి భువనేశ్వరి కూడా పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర సాధన దిశగా..

# వడివడిగా అడుగులు

- అప్పుల్లో ముంచేసి వెళ్లిన గత ప్రభుత్వం
- ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్



2

## ఆహ్లాదకరంగా 'ఎట్ హోం'


- గవర్నర్ తేనీటి విందుకు హాజరైన సీఎం చంద్రబాబు దంపతులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు

3

## మన బొమ్మల శకటం భేష్

- సీఎం చంద్రబాబు హర్షం
- రూపకర్తలకు అభినందనలు

అమరావతి (చైతన్యరథం): దేశ రాజధాని ఢిల్లీలో ఆదివారం జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో అందమైన ఏటికొప్పాక బొమ్మలతో కూడిన ఏపీ శకటం అందరినీ ఆకట్టుకుందని ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీకి కూడా మన శకటం నచ్చిందన్నారు. ఇతర ప్రముఖులు కూడా ఏపీ శకటం పట్ల ఆసక్తి ప్రదర్శించారని తెలిపారు. పర్యావరణహితమైన, సహజసిద్ధమైన వనరులతో చేసే మన ఏటికొప్పాక బొమ్మలు ఆంధ్రప్రదేశ్ కళాకారుల సృజనాత్మకతకు మారుపేరుగా నిలుస్తున్నాయని కొనియాడారు. 'బొమ్మలమ్మ... బొమ్మలు' అంటూ సాగే పాటతో ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో సాగిన శకటాల పరంపరలో ప్రత్యేక ఆకర్షణగా మన ఏటికొప్పాక బొమ్మల కొలువు నిలిచిందన్నారు. ఏపీ శకటం రూపకల్పనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని పేర్కొన్నారు.




## రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని సంతకం

# యువగళం



- చారిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు
- తప్పుడు కేసులు, అణిచివేతను ఎదుర్కొంటూ 3,132 కిమీ పాదయాత్ర
- ఎండ, వాన, తుపానులను లెక్కచేయకుండా అలుపెరగని యాత్ర
- ప్రజల గొంతుకనే తన గళంగా వినిపించిన లోకేష్
- పదునైన ప్రసంగాలు, ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు
- రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత

- వివరాలు 5,6,7లో..

## సాక్షిపై పరువునష్టం కేసులో 3వ సారి క్రాస్ ఎగ్జామినేషన్‌కు మంత్రి లోకేష్

- నేడు విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకు హాజరు కానున్న మంత్రి

9



8

## నవధాన్యాలతో నారా లోకేష్ చిత్రపటం

రెండేళ్ల యువగళానికి చిత్రకారిణి అభినందన మాలిక

## సింగపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

- ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ ఛైర్మన్ టీడీ జనార్ధన్ రూపొందించిన 'తెలుగువారి గుండెబలం' పాట, 'తారకరామం' పుస్తకం ఆవిష్కరణ

10

# స్వర్ణాంధ్ర సాధన దిశగా.. వడివడిగా అడుగులు


- అప్పుల్లో ముంచేసి వెళ్లిన గత ప్రభుత్వం
- ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకు
- గణతంత్ర వేడుకల్లో గవర్నర్ అబ్దుల్ నజీర్




విజయవాడ (చైతన్యరథం): రాష్ట్ర ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని గవర్నర్ జస్టిస్అబ్దుల్ నజీర్ ఉద్ఘాటించారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సం వేడుకులు అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ .. రాష్ట్ర ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారన్నారు. ప్రజల ఆకాంక్షలు నెరవేర్చే దిశగా అభివృద్ధి, సంక్షేమం.. రెండింటికీ ప్రాధాన్యత ఇస్తూ కూటమి ప్రభుత్వం ముందడుగు వేస్తోందన్నారు. గత ప్రభుత్వం భారీగా అప్పులు చేసి ఆర్థికంగా అనేక సమస్యలు సృష్టించిందన్నారు. వాటన్నింటినీ సరి చేసుకుంటూ తిరిగి రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. ఒక్కొక్కటిగా సమస్యలను పరిష్కరించుకుంటూ రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌ను తిరిగి జీవం పోసేందుకు కేంద్రం నుంచి ప్రత్యేక ప్యాకేజీ వచ్చేలా కూటమి ప్రభుత్వం కృషి చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ దిశగా ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ప్రజలకు ఆరోగ్యం, ఐశ్వర్యం, ఆనందం కలగాలనేదే తమ నినాదమని పేర్కొన్నారు. ప్రభుత్వ పది సూత్రాల అమలు ద్వారా అనుకున్న లక్ష్యాలు సాధిస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారా లోకేష్, తదితరులు పాల్గొన్నారు.
















# ఆహ్లాదకరంగా 'ఎట్ హెూం'

## గవర్నర్ తేనీటి విందుకు హాజరైన సీఎం చంద్రబాబు దంపతులు, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, అధికారులు



విజయవాడ (చైతన్యరథం): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం సాయంత్రం విజయవాడలోని ఏపీ రాజభవన్లో 'ఎట్ హెూం' కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. రిపబ్లిక్ డే రోజు సాయంత్రం ఎట్ హెూం కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ఇచ్చిన తేనీటి విందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రులు నారా లోకేష్, పొంగూరు నారాయణ, పయ్యావుల కేశవ్, కింజరాపు అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారథి, నాదెండ్ల మనోహర్, సత్యకుమార్, సవిత, డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు, ఎంపీలు, ఎమ్మెల్యేలు యార్లగడ్డ వెంకటరావు,గద్దె రామ్మోహన్, శ్రీరామ్ తాతయ్య, మండలి బుద్ధ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, వెనిగండ్ల రాము, చీఫ్ సెక్రటరీ విజయానంద్, డీజీపీ ద్వారకా తిరుమల రావు, ఇతర సీనియర్ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సీనియర్ ఐఏఎస్ , ఐపీఎస్ అధికారులు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, వివిధ పార్టీల ముఖ్యనేతలు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒకరి కొకరు ఆత్మీయంగా పలుకరించుకుంటూ గవర్నర్ ఏర్పాటు చేసిన ఆతిథ్యాన్ని స్వీకరించారు. అతిథులు అల్పాహారం, హై టీ ని స్వీకరించి కుశల ప్రశ్నలతో గడిపారు.

















# గణతంత్రమా చిరకాలం వర్ధిల్లు!



గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో జాతీయ జెండా ఎగురవేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



















# రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని సంతకం

# యువగళం

● చారిత్రాత్మక యువగళం పాదయాత్ర మొదలై నేటికి రెండేళ్లు ● తప్పుడు కేసులు, అణిచివేతను ఎదుర్కొంటూ 3,132 కిమీ పాదయాత్ర
● ఎండ, వాన, తుపానులను లెక్కచేయకుండా అలుపెరగని యాత్ర ● ప్రజల గొంతుకనే తన గళంగా వినిపించిన లోకేష్
● పదునైన ప్రసంగాలు, ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు ● రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్ని మార్చేసిన యువనేత

అమరావతి (చైతన్యరథం): ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనపై సమరశంఖం పూరించి, రాష్ట్ర రాజకీయాలను మలుపు తిప్పిన చారిత్రాత్మక యువగళం పాదయాత్ర ప్రారంభమై సోమవారానికి రెండేళ్లు పూర్తవుతుంది. రాష్ట్రంలో 5కోట్లమంది ఆశలు, ఆశయాలను ప్రతిబింబిస్తూ కుప్పం శ్రీ వరదరాజస్వామి పాదాల చెంత నుంచి 2023, జనవరి 27వ తేదీన పాదయాత్రగా ప్రజల్లోకి వెళ్లిన యువనేత నారా లోకేష్ యువగళంతో రాష్ట్ర రాజకీయ చిత్రపటాన్నే మార్చేశారు. ఉద్యోగాల్లేక నిరాశ,నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న యువత ఒకవైపు...ఇంటినుంచి బయటకు వెళ్తే తిరిగి క్షేమంగా తిరిగివస్తామనే నమ్మకం లేక భయాందోళనలతో మహిళలు మరోవైపు, అడ్డగోలు బాదుడుతో బతుకుభారంగా మారిన జనసామాన్యం ఇంకోవైపు.. ఇలా అడుగడుగునా అభద్రతాభావం, నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్న ప్రజలకు నేనున్నానంటూ భరోసా ఇస్తూ యువనేత నారా లోకేష్ ఆనాడు జనంలోకి వెళ్లారు. రాష్ట్రంలోని 11 ఉమ్మడి జిల్లాల్లో 97 అసెంబ్లీ నియోజకవర్గాలు, 232 మండలాలు/మున్సిపాలిటీలు, 2,097 గ్రామాల మీదుగా 226 రోజులపాటు 3132 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర సాగింది. ప్రజల కష్టాలు వింటూ, కన్నీళ్లు తుడుస్తూ సాగిన యువగళం పాదయాత్ర ప్రజాచైతన్యంతో సంపూర్ణ విజయం సాధించింది. గత ఏడాది జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకలించి, ప్రజాప్రభుత్వాన్ని స్థాపించడంలో యువగళం కీలకపాత్ర పోషించింది.

**ప్రతికూల వాతావరణంలోనూ అడుగు ముందుకే!**

యువగళం సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90చోట్ల కూటమి అభ్యర్థులు విజయం సాధించారంటే పాదయాత్ర ఎంతటి తీవ్రమైన ప్రభావాన్ని చూపిందో అర్థం చేసుకోవచ్చు. యువగళం యాత్ర జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర మాదిరి శని, ఆదివారాల్లో వారాంతపు సెలవులతో ఆషామాషీగా సాగలేదు. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, తారకరత్న మరణం వంటి అనివార్యమైన పరిస్థితుల్లో మినహా ఎటువంటి విరామం లేకుండా యువగళం పాదయాత్ర సాగింది. రాయలసీమలో 48 డిగ్రీల మండుటెండల్లో సైతం లోకేష్ పాదయాత్రను ఆపలేదు. ఎండ, వాన, తుపానులను సైతం లెక్కచేయకుండా లోకేష్ పాదయాత్రను కొనసాగించారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో జోరు వర్షంలో సైతం యాత్రను కొనసాగించారు. పాదయాత్ర నంద్యాల చేరుకున్న సమయంలో అభిమానుల తాకిడికి చేయినొప్పితో బాధపడుతున్న సమయంలో కొద్దిరోజులు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు చెప్పినా యువనేత లెక్క చేయలేదు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా ఉక్కుసంకల్పంతో లక్ష్యంగా దిశగా సాగారు యువనేత లోకేష్. యువగళం పాదయాత్రలో యువనేత లోకేష్ 70 బహిరంగసభలు, 155 ముఖాముఖి సమావేశాలు, 12 ప్రత్యేక కార్యక్రమాలు,


తరువాయి 6లో..







# రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని సంతకం





5వ పేజీ తరువాయి..

8 రచ్చబండ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. లక్షలాది ప్రజలు నేరుగా యువనేతను కలుసుకుని తమ కష్టాలు చెప్పుకున్నారు. కుటుంబసభ్యుడిలా భావించి తమ బాధలు చెప్పుకుంటూ యువనేతకు జనం నీరాజనాలు పట్టారు. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో కోటిన్నర మందికి పైగా ప్రజలు యువనేతతో కనెక్ట్ అయ్యారు.

## అరాచక పాలకుల్లో వణుకు పుట్టించిన యువగళం

యువనేత లోకేష్ యువగళం పాదయాత్ర ప్రారంభించడంతో అప్పటి ప్రభుత్వ పెద్దల్లో వణుకు మొదలైంది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో యువనేత ప్రచారరథం నుంచి నిలబడే స్టూల్ వరకు అన్నీ లాగేసి గొంతునొక్కే ప్రయత్నం చేశారు. లోకేష్ ఏ మాత్రం వెన్నుచూపకుండా కోట్లాదిమంది ప్రజల గొంతుకనే తన గళంగా వినిపిస్తూ రెట్టింపు ఉత్సాహంతో ముందుకుసాగారు. కుప్పంలో మొదలైన యువగళం పాదయాత్ర తంబళ్లపల్లె నియోజకవర్గం చేరేసరికి ప్రతి 20 కిలోమీటర్లకు ఒకటి చొప్పున మొత్తం 25కేసులు బనాయించారు. ఇందులో యువనేత లోకేష్ పై 3 కేసులు నమోదు చేశారు. ప్రచార రథం, సౌండ్ సిస్టమ్, మైక్, స్టూల్ తో సహా అన్నింటినీ పోలీసులు సీజ్ చేశారు. ఎంతలా వేధించినా, ఎన్ని తప్పుడు కేసులు బనాయించినా క్రమశిక్షణకు మారుపేరైన లోకేష్ నేతృత్వంలో యువగళం బృందాలు మొక్కవోని పట్టుదలతో ముందుకు సాగాయి. యువగళాన్ని స్వాగతిస్తూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చించడం, రాళ్లు రువ్వడం వంటి కవ్వింపు చర్యలకు పాల్పడినా పసుపు సైనికులు ఎక్కడా సంయమనం కోల్పోలేదు. భీమవరం, ఉంగుటూరు, గన్నవరం, నూజివీడు నియోజకవర్గాల్లో వైసీపీ ముష్కరమూకలు, పోలీసులు కలిసి యువగళం వాలంటీర్లను రెచ్చగొట్టి తిరిగే వారిపైనే తప్పుడు కేసులు పెట్టారు. 40మంది యువగళం వాలంటీర్లను నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి రాజమండ్రి జైలుకు పంపారు. గన్నవరం నియోజకవర్గంలో విదేశాల్లో ఉన్నవారితో సహా 46 మంది కీలకనాయకులపై తప్పుడు కేసులు పెట్టడం అప్పటి అధికారపార్టీలో నెలకొన్న భయానికి అద్దం పట్టింది.

## రాయలసీమలో రికార్డు సృష్టించిన యువగళం

యాత్రను అడ్డుకునేందుకు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తగ్గేదే లేదంటూ పట్టువదలని విక్రమార్కుడిలా లోకేష్ ముందుకు సాగిన తీరు టీడీపీ కేడర్‌లో నూతనోత్సాహాన్ని నింపింది. ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి తూర్పు గోదావరి వరకు యువగళం పాదయాత్రను అడ్డుకునేందుకు అధికారపార్టీ చేయని కుట్రలు లేవు. అయితే ఉక్కు సంకల్పంతో యజ్ఞంలా సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వైసీపీ ముష్కరమూకల వల్లకాలేదు. చైతన్యానికి మారుపేరైన విజయవాడ వంటి నగరంలో ప్రజలు స్వచ్ఛందంగా రోడ్లపైకి వచ్చి తెల్లవారుజాము 3.30వరకు ఎదురుచూడటం యువనేత లోకేష్‌పై నెలకొన్న అభిమానంతోపాటు అప్పటి అరాచక ప్రభుత్వంపై నెలకొన్న వ్యతిరేకతకు అద్దం పట్టింది. యువగళం పాదయాత్ర చిత్తూరు జిల్లా దాటకముందే రాష్ట్రంలో 108 అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో జరిగిన 3 పట్టబద్ర ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెలుగుపార్టీ విజయదుందుభి మోగించడంతో అధికారపార్టీలో ప్రకంపనలు చెలరేగాయి. గతంలో ఏ నాయకుడు చేయని విధంగా రాయలసీమలో సుదీర్ఘ పాదయాత్రతో యువనేత లోకేష్ రికార్డు సృష్టించారు. 124రోజులపాటు 44 అసెంబ్లీ నియోజకవర్గాల మీదుగా 1587 కి.మీ మేర సీమలో యువగళం పాదయాత్ర కొనసాగింది. అనుక్షణం ప్రజల్లో మమేకమవుతూ యువనేత పాదయాత్ర సాగింది. రాయలసీమలో యువగళానికి లభించిన అపూర్వస్పందన అధికారపార్టీ పెద్దలకు కంటిమీద కునుకులేకుండా చేసింది. పాదయాత్రను అడ్డుకునేందుకు అధికార పార్టీ ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉక్కుసంకల్పంతో సాగిన యువగళాన్ని అడ్డుకోవడం వారి తరం కాలేదు.

## ఉభయగోదావరి, ఉత్తరాంధ్ర జిల్లాల్లో జేజేలు

చైతన్యానికి మారుపేరైన ఉభయగోదావరి జిల్లాల్లో 17 నియోజకవర్గాల పరిధిలో 23 రోజుల పాటు సాగిన యువగళం పాదయాత్ర జనజాతరను తలపించింది. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 8 నియోజకవర్గాలు, 11రోజులు, 225.5 కి.మీలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో 9 నియోజకవర్గాలు, 12 రోజులు 178.5 కి.మీ.లు కలిపి మొత్తం 404 కి.మీ.ల మేర యువగళం పాదయాత్ర కొనసాగింది. పల్లెలు, పట్టణాలని తేడా లేకుండా అన్నివర్గాల ప్రజలు యువనేతకు ఆత్మీయస్వాగతం పలికారు. రాజోలు, పి.గన్నవరం, అమలాపురం, ముమ్మిడివరం, కాకినాడ రూరల్, కాకినాడ సిటీ, పెద్దాపురం, పిఠాపురం, తుని నియోజకవర్గాల మీదుగా యువగళం ముందుకు సాగింది. పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు నేపథ్యంలో 79 రోజుల పాటు సుదీర్ఘ విరామానంతరం రాజోలు నియోజకవర్గం పొదలాడ వద్ద నవంబర్ 27న పునఃప్రారంభమైన యువగళం 2.0లో ప్రజలు గతం కంటే రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఇచ్ఛాపురం వరకు చేయాలనుకున్న యువగళం పాదయాత్రను యువనేత లోకేష్ అనివార్య పరిస్థితుల్లో విశాఖ జిల్లా అగనంపూడి వద్దే ముగించాల్సి వచ్చింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో 7రోజులు, 113 కి.మీ.లు మాత్రమే యాత్ర కొనసాగినప్పటికీ ప్రజలు అడుగడుగునా యువనేతకు బ్రహ్మరథం పట్టారు. లక్షలాది ప్రజలు, అభిమానులు, మహిళలు, టీడీపీ-జనసేన కార్యకర్తలు యువనేతకు నీరాజనాలు పట్టారు.

## పదునైన ప్రసంగాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు

యువనేత లోకేష్ తాను పాదయాత్ర నిర్వహించే అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో బహిరంగసభలు నిర్వహించి మాటల తూటాలతో ప్రత్యర్థుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించారు. యువగళం పాదయాత్ర సాగిన 97 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 70 చోట్ల యువనేత లోకేష్ బహిరంగసభల్లో ప్రసంగించారు. రాష్ట్రంలో నాలుగేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనా

తరువాయి 7లో..



# రాష్ట్ర రాజకీయ యవనికపై చెరగని సంతకం



# యువ గళం



6వ పేజీ తరువాయి..

వైఫల్యాలు, దోపిడీ విధానాలను ఎండగట్టడమేగాక, ప్రతి బహిరంగసభలో ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు చేస్తున్న అవినీతిని ఆధారాలతో సహా బట్టబయలు చేయడంతో అధికారపార్టీ నేతలకు ముచ్చెమటలు పట్టాయి. సమాధానం చెప్పలేని అధికారపార్టీ ఎమ్మెల్యేలు వ్యక్తిగత దూషణలతో ఎదురుదాడికి దిగారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక ఆయా నియోజకవర్గాల్లో తాము ఏం చేస్తామనేది స్పష్టంగా చెబుతూ రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం అభ్యర్థులను ఆశీర్వదించాలని కోరిన తీరు ప్రజలను ఆకట్టుకుంది. యువగళం పాదయాత్ర దారిలో టీడీపీ హయాంలో చేపట్టిన ప్రాజెక్టుల తాలుకూ విజయగాథలు, వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఎత్తిచూపుతూ లోకేష్ విసిరిన సెల్ఫీ ఛాలెంజ్‌లు అధికార పార్టీని ఉక్కిరిబిక్కిరి చేశాయి. వైసీపీ పాలనలో సాగిన విధ్వంసం, అవినీతిని సెల్ఫీలతో వివరిస్తూ ప్రజల్ని లోకేష్ చైతన్యవంతం చేశారు. పాదయాత్ర సాగే సమయంలో ఎక్కడ ఎవరి బండారాన్ని బయటపెడతారోనని ఆనాటి అధికారపార్టీ శాసనసభ్యులు భయపడేంతలా యువనేత లోకేష్ యాత్ర సాగింది.

## అభిమానులు, పీడిత ప్రజలకు దగ్గరగా...

యువగళం పాదయాత్ర సందర్భంగా తమను కలిసే అభిమానులను నిరాశపర్చకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు. యువనేతతో సెల్ఫీ దిగిన వారి ఫోటోలను స్కానింగ్ చేయించి, ఫేస్ రికగ్నషన్ టెక్నాలజీ ద్వారా వారి ఫోన్లకే చేరేవిధంగా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా సిబ్బందిని ఏర్పాటుచేసి ఎప్పటికప్పుడు ఫోటోలను అప్ లోడ్ చేశారు. సెల్ఫీ విత్ లోకేష్ కార్యక్రమంతోపాటు దారిపొడవునా తనను కలిసేందుకు వచ్చిన ఏ ఒక్కరినీ నిరాశపర్చకుండా ఓపికగా ఫోటోలు దిగారు. ప్రతిరోజూ తనను కలవడానికి వచ్చే కార్యకర్తలు, అభిమానులతో సెల్ఫీ విత్ లోకేష్ పేరుతో నిర్వహించిన కార్యక్రమానికి అనూహ్య ఆదరణ లభించింది. 226 రోజుల సుదీర్ఘ పాదయాత్రలో యువనేత లోకేష్ 3.5 లక్షల మందికి పైగా అభిమానులతో ఫోటోలు దిగారు. నెల్లూరులో అత్యధికంగా ఒకేరోజు 2,500 మంది యువనేతతో సెల్ఫీ దిగారు. పాదయాత్ర కొనసాగుతున్న సమయంలో యువనేత లోకేష్‌ను లక్షలాది ప్రజలు కలుసుకొని తమ సమస్యలను చెప్పుకున్నారు. ఇందులో కొందరు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కన్నీళ్లు పెట్టుకున్న సమయంలో యువనేత లోకేష్ వారిని ఊరడించి నేనున్నానంటూ అండగా నిలచారు. సమస్య తీవ్రతను బట్టి ప్రతి జిల్లాలోనూ యువనేత లోకేష్ వ్యక్తిగత నిధులతో సాయమందించారు. సంబంధిత బాధితుల వివరాలు తీసుకొని, వారికి సాయం అందించే వరకు సహాయకుల ద్వారా వాకబుచేస్తూ ఆపన్నుల్లో ధైర్యం నింపారు.

## హామీల అమలుదిశగా ప్రజాప్రభుత్వం అడుగులు

సుదీర్ఘ యువగళం పాదయాత్రలో యువత, మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆకాంక్షలకు అనుగుణంగా యువనేత నారా లోకేష్ అనేక హామీలను ఇచ్చారు. ముఖ్యంగా సీమ ప్రజల కోసం కడపలో మిషన్ రాయలసీమ పేరుతో డిక్లరేషన్‌ను ప్రకటించారు. యువనేత లోకేష్ పాదయాత్రలో ఇచ్చిన హామీలను ప్రతిబింబిస్తూ ఎన్‌డీఏ కూటమి సూపర్ సిక్స్ పేరుతో మ్యానిఫెస్టో ప్రకటించింది. పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ప్రజాప్రభుత్వం అడుగులు వేస్తోంది. కొత్తప్రభుత్వం కొలువుదీరిన తొలిరోజునే మెగా డీఎస్సీ ఫైలుపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తొలి సంతకం చేశారు. అధికారంలోకి వచ్చాక యువతకు ఐదేళ్లలో 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తానని యువనేత లోకేష్ ఇచ్చిన హామీ అమలుకు ప్రణాళికాబద్ధమైన కృషి జరుగుతోంది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడు నెలల్లోనే రూ.6.33 లక్షల కోట్ల పెట్టుబడులు, 4లక్షలమందికి పైగా ఉద్యోగాలు కల్పించేందుకు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. మంత్రి నారా లోకేష్ అవిశ్రాంత కృషితో ఆర్సెలర్స్ మిట్టల్ అండ్ నిప్పాన్ స్టీల్స్, గూగుల్, టీసీఎస్, వీడియోకాన్ వంటి కంపెనీలు రాష్ట్రానికి క్యూకట్టాయి. యువగళం పాదయాత్రలో తాను ఇచ్చిన హామీల అమలుకు కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిన యువనేత లోకేష్... ఇందుకోసం ప్రత్యేక యంత్రాంగాన్ని ఏర్పాటుచేశారు. పోలీసు వలయాలు, పరదాల మాటున కాకుండా అనుక్షణం ప్రజల్లో ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకునే వాడే ప్రజానాయకుడని ఆచరణాత్మకంగా నిరూపిస్తున్న యువకెరటం నారా లోకేష్ నేటితరం రాజకీయ నాయకులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

# కళ్ళున్న కబోధులు వైసీపీ మూకలు

## - కూటమి విజయాల పరంపరకు గుడ్లు తేలేస్తున్న నేతలు
## - విధ్వంసకర వ్యూహంతో పెట్టుబడులపై విష ప్రచారం

అమరావతి (చైతన్యరథం): ఇటు దావోస్ పర్యటనపైనా ఇటు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి పనులపైనా విధ్వంసకర పార్టీ వైసీపీ కళ్ళున్న కబోధిలా వ్యవహరిస్తోంది. తమ హయాంలో జరిగిన వినాశనాన్ని ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధితో పోల్చుకుని జీర్ణించుకోలేక మళ్లీ విషం కక్కడం మొదలెట్టింది. వాస్తవాలు కళ్ళ ముందు కదలాడుతున్నా కళ్లుండీ చూడలేక పోతోంది. గత ఐదేళ్లలో పెట్టుబడి దారులను, పారిశ్రామిక వేత్తలను రాష్ట్రం నుండి తరిమేయడమే కాకుండా ఇటు చూడడానికి కూడా సాహసం చేయలేనంత వికృత రూపం ప్రదర్శించిన వైసీపీకి, నీతిమాలిన నేతలకు కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేయడం, దావోస్ పర్యటనను హేళన చేయడం విడ్డూరమే. కేవలం ఏడు నెలల కాలంలో 20 పేరు మోసిన కంపెనీలు, దాదాపు ఆరున్నర లక్షల కోట్ల రూపాయలకు పైగా పెట్టుబడులు, నాలుగు లక్షలకు పైగా ఉద్యోగాలిచ్చిన కూటమి విజయాన్ని ఓర్వలేని వైసీపీ ఓర్వలేక ఉక్కిరిబిక్కిరై పసలేని, నిజం లేని ఆరోపణలు విమర్శలకు దిగడం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సైతం మింగుడు పడని వ్యవహారంగా మారింది. ఈ పట్టిక చూస్తే తెలుస్తుంది వినాశకర జగన్ రెడ్డి పార్టీ ఎంతటి ఆవాస్తవ ప్రేలాపనలకు దిగుతుందో..

### 7 నెలల కాలంలో పెట్టుబడుల సాధనలో కూటమి ప్రభుత్వ విజయాలు

| క్ర.సంఖ్య | పరిశ్రమ పేరు | పెట్టుబడి(కోట్లలో) | ఉద్యోగాలు | ప్రాంతం |
|---|---|---|---|---|
| 1. | NTPC గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ | రూ.1,85,000 | 57,000 | విశాఖపట్నం |
| 2. | ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ కంపెనీ | రూ.1,35,964 | 55,000 | అనకాపల్లి |
| 3. | NHPC అండ్ APGENCO | రూ.1,00,000 | 7,000 | కర్నూలు |
| 4. | BPCL | రూ.96,862 | 3,000 | రామాయపట్నం |
| 5. | రిలయన్స్ ఇండస్ట్రీస్ | రూ.65,000 | 2,55,000 | రాష్ట్ర వ్యాప్తంగా |
| 6. | LG ఎలక్ట్రానిక్స్ | రూ.5,001 | 1,945 | శ్రీసిటీ |
| 7. | TCS | | 10,000 | విశాఖపట్నం |
| 8. | SAEL సోలార్ MHP1 | రూ.1,728.42 | 1,035 | అనంత, కడప |
| 9. | SAEL సోలార్ MHP2 | రూ.1,728.42 | 1,035 | కడప, నంద్యాల |
| 10. | టాటా పవర్ | రూ.2000 | 1,380 | అనంతపురం |
| 11. | గ్రీన్ కో(3 ప్రాజెక్టులు) | రూ.16,500 | 4,825 | రాష్ట్రంలో |
| 12. | ఆస్త గ్రీన్ ఎనర్జీ వెంచర్స్ | రూ.8,240 | 4,000 | ఉమ్మడి కడప |
| 13. | ఎకోరెన్ ఎనర్జీ ఇండియా | రూ.4,435 | 630 | కర్నూలు |
| 14. | ఎకోరెన్ ఎనర్జీ ఇండియా | రూ.3,142 | 1200 | కర్నూలు, నంద్యాల |
| 15. | హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ | రూ.2,000 | 650 | |
| 16. | క్లీన్ రెన్యువబుల్ ఎనర్జీ హైబ్రిడ్3 | రూ.2,000 | 650 | నంద్యాల, కడప |
| 17. | టాటా పవర్ రెన్యువబుల్ ఎనర్జీ | రూ.2,000 | 1,380 | కర్నూలు జిల్లా |
| 18. | యాక్షన్ టెసా | రూ.1,175 | 2,500 | |
| 19. | ఎకోరెన్ ఎనర్జీ ఇండియా | రూ.567 | 170 | అనంతపురం |
| 20. | ఎకోరెన్ ఎనర్జీ ఇండియా | రూ.227 | 1725 | అనంత, కడప |
| మొత్తం పెట్టుబడులు : రూ.6,33,568 కోట్లు | | | మొత్తం : 4,10,125 ఉద్యోగాలు | |

# రాజ్యాంగస్ఫూర్తితో ముందుకెళ్లాలి


## గణతంత్ర వేడుకల్లో శాప్ ఛైర్మన్ రవినాయుడు




తిరుపతి (చైతన్యరథం): ప్రాథమిక హక్కులు రాజ్యాంగం మనకు కల్పించిన ఆయుధాలని, ప్రతీఒక్కరూ రాజ్యాంగస్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) ఛైర్మన్ అనిమిని రవినాయుడు పేర్కొన్నారు. తిరుపతిలోని శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్సులో డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిధిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. ప్రాథమిక హక్కుల పునాదే రాజ్యాంగమన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాలు మూలస్తంభాలుగా అన్ని విధాలా ప్రజల అభివృద్ధిని కోరుకునే సమున్నత ఆశయమే రాజ్యాంగమని వివరించారు. ఈ సందర్భంగా డీఎస్ఏలోని క్రీడాకారులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

**బిర్లా ఓపెన్ మైండ్ స్కూల్‌లో..**

తొండవాడలోని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్‌నేషనల్ స్కూల్‌లో నిర్వహించిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో శాప్ ఛైర్మన్ అనిమిని రవినాయుడు ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. తొలుత జాతీయపతాకాన్ని ఎగురవేసి విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రవినాయుడు మాట్లాడుతూ 75 సంవత్సరాల క్రితం ఇదే రోజు మన రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, మన దేశం ఒక స్వయం పరిపాలిత దేశంగా మారిందని అన్నారు. మన దేశం విభిన్న సంస్కృతితో కూడిన నిలయమన్నారు. భిన్నత్వంలో ఏకత్వం మన నినాదమన్నారు. మనకున్న ఈ హక్కులు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిందన్నారు. ఈ కార్యక్రమానికి ముందు శాప్ ఛైర్మన్ చేతుల మీదుగా విద్యార్థులకు ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీఓ సయ్యద్ సాహెబ్, మైండ్‌ట్రానిక్స్ డైరెక్టర్ డా. ఎమ్ఎస్ఏ శ్రీవత్సవ, ప్రొడక్ట్ హెడ్ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.



# నవధాన్యాలతో నారా లోకేష్ చిత్రపటం

## రెండేళ్ల యువగళానికి చిత్రకారిణి అభినందన మాలిక

అమరావతి (చైతన్యరథం): యువనేత నారా లోకేష్ యువగళం ప్రారంభమై సోమవారంతో రెండు సంవత్సరాలు పూర్తి కానున్న సందర్భంగా ఓ చిత్రకారిణి ప్రత్యేక రీతిలో అభినందనలు తెలియజేశారు. ప్రముఖ చిత్రకారిణి తేజశ్రీ నవధాన్యాలను ఉపయోగించి 6 అడుగుల పొడవు, 4 అడుగుల వెడల్పుతో నారా లోకేష్ అద్భుత చిత్రపటాన్ని రూపొందించారు. ఈ చిత్రపటాన్ని పూర్తిగా నవధాన్యాలను ఉపయోగించి ఎంతో శ్రద్ధతో తీర్చిదిద్దారు. తేజశ్రీ సృజనాత్మకత, కృషి ఈ చిత్రంలో ప్రతిఫలించింది. ఇది కళారూపంలోనే కాకుండా, భారతీయ సాంప్రదాయాలను, ప్రకృతితో మమేకమయ్యే తీరును తెలియజెప్పేలా ప్రత్యేకతను సంతరించుకుంది.

దీనిపై తేజశ్రీ మాట్లాడుతూ నారా లోకేష్ యువగళం ప్రజల్లో స్ఫూర్తిని నింపిన ప్రస్థానం అన్నారు. ఆయన కృషిని, ప్రజలతో మమేకమై వేల కిలోమీటర్లు నడిచిన శ్రమను ప్రతిబింబించేందుకు చేసిన ప్రయత్నంలో భాగమే ఈ చిత్రపటం అన్నారు. నారా లోకేష్ అభిమానులు, కళా ప్రియులు ఈ చిత్రపటాన్ని ప్రశంసిస్తూ, తేజశ్రీ ప్రతిభకు అభినందనలు తెలియజేశారు.









# సాక్షిపై పరువునష్టం కేసులో
# 3వ సారి క్రాస్ ఎగ్జామినేషన్‌కు మంత్రి లోకేష్

**- నేడు విశాఖ 12వ అదనపు జిల్లా కోర్టుకి హాజరు కానున్న మంత్రి**

**- సాక్షిలో అసత్య కథనంపై లోకేష్ న్యాయపోరాటం**

అమరావతి (చైతన్యరథం): సాక్షి పత్రికపై వేసిన పరువునష్టం కేసులో విశాఖ 12వ అదనపు జిల్లా న్యాయస్థానంలో 3వసారి జరగనున్న క్రాస్ ఎగ్జామినేషన్‌కి మంత్రి నారా లోకేష్ ఈనెల 27న (సోమవారం) హాజరు కానున్నారు. ఈ కేసులో ఇప్పటికే రెండు క్రాస్ ఎగ్జామినేషన్స్ పూర్తికాగా, 3వ సారి లోకేష్ హాజరవుతున్నారు. సాక్షి తరపున మొత్తం 5గురు లాయర్లు వాదిస్తుండగా, మొదటి న్యాయవాది ప్రస్తుతం క్రాస్ ఎగ్జామినేషన్ చేస్తున్నారు.

చినబాబు చిరుతిండి.. 25 లక్షలండి– శీర్షికతో 2019, అక్టోబర్ 22న సాక్షి పత్రికలో అసత్యాలు, కల్పితాలతో ఓ కథనం ప్రచురించారు. అవాస్తవాలతో, ఉద్దేశపూర్వకంగా తన పరువుకు నష్టం కలిగించే విధంగా ఈ కథనం ప్రచురించారని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ తన న్యాయవాదుల ద్వారా సాక్షి పత్రికకి రిజిస్టర్ నోటీసు పంపించారు. అయినప్పటికీ సాక్షి ఎటువంటి వివరణ వేయకపోవడం, నోటీసులకు స్పందించకపోవడంతో నారా లోకేష్ పరువునష్టం దావా వేశారు. తన పరువుకు భంగం కలిగించేందుకు అసత్యాలతో కథనం ప్రచురించారని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. తాను విశాఖలో ఉన్నానని ప్రచురించిన తేదీల్లో అసలు విశాఖలోనే లేనని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఆహ్వానం మీద వచ్చే అతిథులకు చేసిన అతిథి మర్యాదల కోసం చేసిన ఖర్చుని తనకు అంటగడుతూ తన ప్రతిష్టని మంటగలిపేందుకు ప్రయత్నించారని కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. గతంలో మంత్రిగా తాను అనేక సార్లు విశాఖపట్నం వెళ్లినా ఎయిర్ పోర్ట్‌లో ఎటువంటి ప్రొటోకాల్ సౌకర్యాలు స్వీకరించలేదని స్పష్టం చేశారు. ఈ కేసులో మంత్రి లోకేష్ తరపున గుంటూరుకు చెందిన సీనియర్ న్యాయవాది దొద్దాల కోటేశ్వరరావు హాజరవుతున్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలి

**- మంత్రి లోకేష్ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**



అమరావతి (చైతన్యరథం): గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలందరికీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా ఏర్పాటైన రోజుని సగౌరవంగా జరుపుకుంటున్నామన్నారు. భారత రాజ్యాంగం కేవలం పరిపాలనకు సంబంధించిన నియమాలు, సూత్రాల సమాహారం కాదు. స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావాలు మూలస్తంభాలుగా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధిని కోరుకునే సమున్నత ఆశయంతో కూడుకున్నది. ప్రాథమిక హక్కులు మన రాజ్యాంగానికి పునాది. ప్రతీఒక్కరు రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని మంత్రి లోకేష్ ఆకాంక్షించారు.
















సాక్షిపై దాఖలు చేసిన పరువు నష్టం కేసులో విశాఖ కోర్టులో సోమవారం జరిగే క్రాస్ ఎగ్జామినేషన్‌కు హాజరయ్యేందుకు ఆదివారం రాత్రి విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్‌కు టీడీపీ, జనసేన, బీజేపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.

# సింగపూర్‌లో ఘనంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

- తరలి వచ్చిన తెలుగు సంఘాలు
- అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు
- ఎన్టీఆర్ కమిటీ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్ రూపొందించిన 'తెలుగువారి గుండెబలం' పాట, 'తారకరామం' పుస్తకం ఆవిష్కరణ





సింగపూర్ (చైతన్యరథం): ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు ఆదివారం సింగపూర్‌లో ఘనంగా జరిగాయి. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు జరుగుతున్న క్రమంలో భారత గణతంత్ర దినోత్సవం రోజున సింగపూర్‌లోని ఆర్యసమాజ్ ఆడిటోరియంలో 'జై ఎన్టీఆర్ టీమ్' సింగపూర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు దాదాపు 500 మంది ఆహూతుల సమక్షంలో ఘనంగా, రమణీయంగా జరిగాయి.

ఈ కార్యక్రమానికి ఇండియా నుంచి ప్రత్యేకంగా విచ్చేసిన నందమూరి తారకరామారావు తనయుడు నందమూరి రామకృష్ణ, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యుడు టీడీ జనార్ధన్, ప్రముఖ సినీ నటుడు ఎం. మురళీమోహన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 'జై ఎన్టీఆర్ టీమ్ సింగపూర్' తరపున రేణుకుమార్ కన్నెగంటి, సురేష్ మొద్దుకూరి, వెంకట్ భీమినేని, కరుణాకర్ కంచేటిలు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

తొలుత దీప ప్రజ్జ్వలనచేసి, ఎన్టీఆర్ విగ్రహానికి అతిథులు పూల మాలాలంకరణ చేయడంతో కార్యక్రమం మొదలయింది. ప్రొఫెసర్ బీవీఆర్ చౌదరి, వట్టికూటి శేషగిరి రావు స్వాగతోపన్యాసం చేసి ఎన్టీఆర్ సినీ, రాజకీయ రంగ విశేషాలను ప్రస్తావించారు. అతిథుల పరిచయం అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. ఎన్టీఆర్ చిత్రాల పాటలకు స్థానిక తెలుగు కుటుంబాలకు చెందిన పిల్లలు, యువతులు చేసిన నృత్యాలు, భరతనాట్యం, తదితర కార్యక్రమాలు అందర్నీ ఎంతగానో అలరించాయి.

### అది నా అదృష్టం: నందమూరి రామకృష్ణ

ఈ సందర్భంగా ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యుడు భగీరథ సంపాదకత్వంలో వెలువరించిన 'తారకరామం' పుస్తకాన్ని, ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్ ఎన్టీఆర్‌పై రూపొందించిన 'తెలుగువారి గుండెబలం' వీడియో సాంగ్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నందమూరి రామకృష్ణ ప్రసంగిస్తూ ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి విజయవాడలో ఎన్టీఆర్ వజ్రోత్సవ వేడుకల్ని 'నభూతో న భవిష్యతి'గా నిర్వహించిన ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్‌కు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల్లో ఈ వేడుకల్ని నిర్వహించడానికి టీడీ జనార్ధన్, అట్లూరి అశ్విన్‌లు చొరవ తీసుకోవడం, తెలుగువారందర్నీ సమన్వయం చేసుకోవడం అభినందనీయ మ న్నారు. తన తండ్రి ఎన్టీ రామారావు నుంచి తాము క్రమశిక్షణ, సభ్యత, సంస్కారం వంటి ఉన్నత విలువలు నేర్చుకున్నామని, ఆ మహోన్నత మూర్తికి కొడుకుగా జన్మించడం తన అదృష్టం అని పేర్కొన్నారు.

### ఎన్టీఆర్‌కు ఎంత చేసినా తక్కువే: టీడీ జనార్ధన్

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ చైర్మన్ టీడీ జనార్ధన్ ఉద్వేగభరితంగా, స్ఫూర్తిదాయకంగా మాట్లాడారు. సినీరంగంలో రారాజుగా నిలిచిన ఎన్టీఆర్ ను ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సంచలనం సృష్టించిన ఓ ధృవతారగా అభివర్ణించారు. ఎన్టీఆర్ ముందు, తర్వాతగా తెలుగునాట రాజకీయాల్ని చెప్పుకోవాలని, రాజకీయాల్లో నైతిక విలువల్ని, ప్రజాస్వామ్య విధానాల్ని, సంక్షేమ శకాన్ని ప్రారంభించిన మహాపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. 2023లో ఎన్టీఆర్ శతజయంతిని పురస్కరించుకొని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్టీఆర్ నమ్మి ఆచరించిన మహోన్నత ఆశయాలు, సిద్ధాంతాలు, విధానాల్ని భావితరాలకు అందించాలనే లక్ష్యంతో తాము ఎన్టీఆర్‌కు సంబంధించిన అపురూప గ్రంథాలను వెలువరిస్తున్నామన్నారు. అందులో 'తారకరామం' తాజాదని చెప్పారు. భవిష్యత్తులో మరెన్నో పుస్తకాలు తీసుకురానున్నట్లు పేర్కొన్నారు. తనకు రాజకీయంగా జన్మనిచ్చి ప్రోత్సహించిన ఎన్టీఆర్‌కు ఎంత చేసినా తక్కువే అన్నారు. హైదరాబాద్‌లో 100 అడుగుల ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం లక్ష్యంగా తమ కమిటీ కృషి చేస్తోందని తెలిపారు. కాగా, తాము చేస్తున్న ఈ కార్యక్రమాలకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ప్రోత్సాహం, సహకారం ఉన్నాయని తెలిపారు.

### భారతరత్న వస్తే సంతోషం: మురళీమోహన్

నటుడు మురళీమోహన్ ప్రసంగిస్తూ తనకు అన్న ఎన్టీఆర్‌తో, తెలుగుదేశం పార్టీతో ఉన్న అనుబంధాన్ని తెలియజేశారు. ఎన్టీఆర్ తనను సొంత సోదరుడిగా ఆదరించారని చెబుతూ, ఎన్టీఆర్‌కు భారతరత్న లభిస్తే తనలాంటి కోట్లాది మంది ఎన్టీఆర్ అభిమానులకు, తెలుగు వారికి సంతోషం కలుగుతుందన్నారు.

దాదాపు 4 గంటలపాటు ఎంతో హృద్యంగా సాగిన ఈ కార్యక్రమానికి సింగపూర్‌లోని తెలుగు సంఘాలన్నీ హాజరు కావడం విశేషం. కార్యక్రమాలలో పాల్గొని అలరించిన వారందరికీ ముఖ్య అతిథులు చేతులు మీదుగా మెమొంటోలు బహూకరించారు.

జై ఎన్టీఆర్ టీమ్ సభ్యులు సర్వేష్, కురిచేటి కరుణాకర్ వందన సమర్పణ చేశారు.

హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే

# విధుల నుంచి తొలగింపు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత స్పష్టీకరణ



అమరావతి (చైతన్యరథం): సత్యసాయి జిల్లా సీకే పల్లి బీసీ హాస్టల్‌లో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందని ఘటనపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమశాఖాధికారులు హాస్టల్ విద్యార్థులకు భోజన సదుపాయం కల్పించారు. దీనికి సంబంధించి హెచ్‌డబ్ల్యూవోపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను మంత్రి సవిత ఆదేశించారు. ఈ మేరకు ఆదివారం మంత్రి సవిత కలెక్టర్ తోనూ, బీసీ సంక్షేమ శాఖాధికారులతోనూ ఫోన్లో మాట్లాడారు. సీకే పల్లి బాలుర హాస్టల్‌లో మధ్యాహ్న భోజనం ఎందుకు సమకూర్చలేదని మంత్రి ఆరా తీశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్య ధోరణి సరికాదని మండిపడ్డారు. తక్షణమే విద్యార్థులకు భోజనం సదుపాయం కల్పించాలని, రాత్రికి కూడా ఎటువంటి లోటూ రానివ్వొద్దని స్పష్టం చేశారు. విద్యార్థులను ఆకలితో బాధపడేలా చేసిన సీకే పల్లి బీసీ బాలుర హాస్టల్ హెచ్‌డబ్ల్యూవో నారాయణ స్వామిని తక్షణమే విధుల నుంచి తొలగించాలని కలెక్టర్‌ను మంత్రి సవిత ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో బీసీ సంక్షేమ శాఖాధికారులు భోజనం సదుపాయం కల్పించారు. హెచ్‌డబ్ల్యూవోను విధుల నుంచి తొలగిస్తూ కలెక్టర్ టీఎస్ చేతన్ ఉత్తర్వులు జారీ చేశారు. ఘటనకు సంబంధించి విచారణ చేపట్టి వివరాలు అందివ్వాలన్నారు. అధికారులపై నమ్మకంతో విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను హాస్టళ్లలో చేర్పిస్తున్నారని, వారిని కంటికి రెప్పలా కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని మంత్రి స్పష్టం చేశారు. హాస్టల్ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే, సహించేది లేదని, అవసరమైతే అటువంటి హెచ్‌డబ్ల్యూవోలను, ఇతర సిబ్బందిని విధుల నుంచి తొలగిస్తామని మంత్రి సవిత హెచ్చరించారు.

# రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుకుందాం

- సీఎస్ విజయానంద్ పిలుపు

అమరావతి (చైతన్యరథం): సమాజంలోని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూరికి అనుగుణంగా నడుచుకోవాలని, అప్పుడే రాజ్యాంగ నిర్మాతల కలలు సాకారం అవుతాయని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) కే విజయానంద్ పేర్కొన్నారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర సచివాలయం మొదటి బ్లాకు వద్ద ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతల ఆశయాలకు అనుగుణంగా మెలుగుతూ ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడేందుకు కృషి చేయాలని సీఎస్ విజయానంద్ పిలుపు ఇచ్చారు. వికసిత్ భారత్‌లో భాగంగా స్వర్ణాంధ్ర- 2047 విజన్ మేరకు రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా చేసేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున ప్రణాళికలు అమలు చేస్తోందన్నారు. ఆయా లక్ష్యాల సాధనకు ప్రభుత్వ యంత్రాంగమంతా సమష్టి బాధ్యతతో కృషి చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగి, అధికారి చిత్తశుద్ధితో పనిచేసి ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన పేదలందరికీ సక్రమంగా చేరే విధంగా పని చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. అనంతరం చిన్నారులకు సీఎస్ విజయానంద్ మిఠాయిలు పంపిణీ చేశారు.

# పరిశోధనల్లోనూ విద్యార్థులు రాణించాలి

- మైండ్‌ట్రానిక్స్ కంపెనీని సందర్శించిన శాప్ చైర్మన్ రవినాయుడు



తిరుపతి (చైతన్యరథం): విద్యార్థి దశ నుంచే సైన్స్ విద్యార్థులకు సృజనాత్మక, సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించాలని ఏపీ స్పోర్ట్స్ అథారిటీ (శాప్) చైర్మన్ అనిమిని రవినాయుడు అన్నారు. తిరుపతి తొండవాడలోని బిర్లా ఓపెన్ మైండ్ ఇంటర్‌నేషనల్ స్కూల్ సారథ్యంలో సైన్స్ ఎడ్యుకేషన్‌కు దోహదపడే విధంగా వినూత్నంగా నిర్వహిస్తున్న మైండ్‌ట్రానిక్స్ తయారీ సంస్థను ఆదివారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మైండ్‌ట్రానిక్స్ కంపెనీలో 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థుల కోసం తయారు చేస్తున్న (డీఐవై కిట్స్) డూ ఇట్ యువర్ సెల్ఫ్ బొమ్మలను రవినాయుడు పరిశీలించారు. ముందుగా కంపెనీ లక్ష్యాలు, డీఐవై కిట్స్ వల్ల విద్యార్థులకు చేకూరే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. దీనికి కంపెనీ నిర్వాహకులు బదులిస్తూ వీటి ద్వారా సైన్సు పాఠ్యాంశాల్లోని ముఖ్యమైన 5 భాగాలు విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమవుతాయని, ముఖ్యంగా సైన్స్ పాఠ్యాంశాలను అభ్యసించడమే కాకుండా విద్యార్థుల్లో ఆచరణాత్మక పరివర్తనం, సాంకేతిక, సృజనాత్మక విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా తమ సంస్థ కృషి చేస్తుందని వివరించారు.

అనంతరం రవినాయుడు మాట్లాడుతూ మైండ్‌ట్రానిక్స్ నిర్వహణ పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సైన్సు విద్యార్థులు కేవలం పాఠ్యాంశాలకే పరిమితం కాకుండా వారిలో సృజనాత్మకత, సాంకేతికత పరిజ్ఞానాన్ని పెంపొందించేందుకు మైండ్‌ట్రానిక్స్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. కిట్ల తయారీ, పరిశోధనల్లో విద్యార్థులను కూడా భాగస్వామ్యం చేసి వారిని సైన్స్ అండ్ టెక్నాలజీ దిశగా ముందుకుతీసుకెళ్లాలని సూచించారు. అలాగే ఈ కిట్లను ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు సైతం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు ఎలక్ట్రానిక్స్ అనువర్తనాన్ని పరిచయం చేయడం, చిన్న వయస్సులోనే వాస్తవ ప్రపంచ సాంకేతికతను గ్రహించడంలో డీఐవై కిట్స్ ప్రధాన పాత్రను పోషిస్తాయన్నారు. అలాగే సైన్స్ విద్యను, విద్యార్థులను శక్తివంతం చేయడానికి మైండ్‌ట్రానిక్స్ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పన, గ్రామీణాభివృద్ధికి తోడ్పాటు, సాధికారతకు అవకాశాలను సృష్టిస్తున్న మైండ్‌ట్రానిక్స్ నిర్వాహకులను ఆయన ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మైండ్‌ట్రానిక్స్ డైరెక్టర్ డా.ఎమ్ఎస్ఏ శ్రీవత్సవ, ప్రొడక్ట్ హెడ్ హేమంత్, తదితరులు పాల్గొన్నారు.




# పద్మభూషణ్ పురస్కారంపై కేంద్ర ప్రభుత్వానికి బాలయ్య కృతజ్ఞతలు

- శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు

అమరావతి (చైతన్యరథం): తనకు పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి, ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ అగ్ర కథానాయకుడు, హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. సినీ రంగానికి చేసిన సేవలకు గానూ అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ప్రకటించిన విషయం తెలిసిందే. తాజాగా దీనిపై ఆయన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. నా తండ్రి దివంగత మహానటుడు ఎన్టీఆర్ వారసుడిగా నా సుదీర్ఘ ప్రయాణంలో పాలుపంచుకున్న తోటి నటీనటులకు, సాంకేతిక నిపుణులకు, నిర్మాతలకు, పంపిణీదారులకు ఎగ్జిబిటర్లకు, కుటుంబ సభ్యులకు, యావత్ చలనచిత్ర రంగానికి నా ధన్యవాదాలు. నా వెన్నంటే ఉండి నన్ను ప్రోత్సహిస్తున్న నా అభిమానులకు, నాపై విశేష ఆదరాభిమానాలు కురిపిస్తున్న ప్రేక్షకులకు సదా రుణపడి ఉంటానని బాలకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పద్మ అవార్డు గ్రహీతలందరికీ ఆయన అభినందనలు తెలియచేశారు. ఇలా ఉంటే బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ పురస్కారం ప్రకటించడంపై సినీ, రాజకీయ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో

# ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



అమరావతి (చైతన్యరథం): భారత రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తి చేసుకుని 76వ ఏట అడుగుపెట్టిన సందర్భంగా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో పాటు పెద్ద ఎత్తున నేతలు పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఎందరో త్యాగమూర్తుల పోరాటాల ఫలితంగానే నేడు భారత ప్రజలు స్వేచ్ఛావాయువులు పీలుస్తున్నారన్నారు. ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించారన్నారు. భారతీయులందరూ రాజ్యాంగాన్ని గౌరవించాలని సూచించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్.. రాజ్యంగ పరిరక్షణతో పాటు ప్రజల హక్కులను కాపాడుతూ, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రాన్ని అభివృద్ధిలో శిఖరాగ్రాన నిలిపడమే లక్ష్యంగా, దేశంలోనే బలమైన శక్తిగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వంలో రాజారెడ్డి రాజ్యంగం నడిచిందని.. నేడు కూటమి ప్రభుత్వంలో అంబేద్కర్ రాజ్యంగం నడుస్తోందన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ కలలను నిజం చేసేందుకు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేసేందుకు సీఎం చంద్రబాబు నిరంతరం పని చేస్తున్నారని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాలకు పెద్ద పీట వేసి అసమానతలు రూపు మాపి అన్ని రంగాల్లో వారు అభివృద్ధి చెందేలా నాడు బాబాసాహెబ్ రాజ్యంగాన్ని రూపొందిస్తే.. గత పాలకులు దాన్ని పూర్తిగా విస్మరించి సొంత రాజ్యంగంతో బడుగు బలహీన వర్గాలను, పేదలను పాతాళంలోకి తొక్కి, వారి అభివృద్ధిని అంధకారంలోకి నెట్టారని మండిపడ్డారు. నేడు రాజ్యంగ శిల్పి అంబేద్కర్ సంకల్పాన్ని నేరవేర్చడమే లక్ష్యంగా చంద్రబాబు పనిచేస్తున్నారని నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు అశోక్ బాబు, జంగా కృష్ణమూర్తి, టీడీపీ సీనియర్ నాయకులు ఏవీ రమణ, బ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్ బుచ్చిరాంప్రసాద్, అధికార ప్రతినిధి పాతర్ల రమేష్, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, రిసెప్షన్ కమిటీ సభ్యులు పర్చూరి కృష్ణ, హాజీ హసన్ బాషా, నేతలు దేవినేని శంకర్ నాయుడు, కనకాచారి, దామోదర్, చెన్నుపాటి గాంధీ, మైనార్టీ కార్యదర్శి మహ్మద్ నూర్, డాక్టర్ సోయబ్, మీడియా కోఆర్డినేటర్ ధారపనేని నరేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.







## సీఐడీ కస్టడీలో..

# నాపై దాడి చేసిన వారిని గుర్తించా

డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు



గుంటూరు (చైతన్యరథం): సీఐడీ కస్టడీలో ఉన్న సమయంలో తనపై దాడి చేసిన వారిని గుర్తించానని ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎంపీగా ఉన్న ఆయన్ని అప్పట్లో సీఐడీ అధికారులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. సీఐడీ కస్టడీలో ఆయన్ని చిత్రహింసలకు గురిచేసి, అంతమొందించేందుకు యత్నించినట్లు కేసు నమోదైంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న కామేపల్లి తులసిబాబును పోలీసులు అరెస్ట్ చేయడం తెలిసిందే. తులసిబాబును గుంటూరు కోర్టు మూడురోజుల పోలీసు కస్టడీకి అప్పగించింది. అయితే, తులసిబాబు తానే తప్పు చేయలేదని చెబుతుండడంతో, నిందితుడ్ని గుర్తించేందుకు ఆదివారం గుంటూరులో ఐడెంటిఫికేషన్ పరేడ్ ఏర్పాటు చేశారు. జిల్లా జడ్జి సమక్షంలో నిందితుడిని గుర్తించే పరేడ్ ప్రక్రియలో రఘురామ పాల్గొన్నారు. తన ముందు ప్రవేశపెట్టిన కొందరు వ్యక్తుల్లో ఆయన నిందితుడ్ని గుర్తించారు.

పరేడ్ అనంతరం రఘురామ మీడియాతో మాట్లాడారు. న్యాయస్థానం సమన్లతో కోర్టుకు వచ్చినట్లు చెప్పారు. నా గుండెలపై కూర్చొని కొట్టిన వ్యక్తిని స్పష్టంగా గుర్తించా. జిల్లా జడ్జి సమక్షంలో నిందితుడ్ని గుర్తించానని తెలిపారు. ఈ పరేడ్‌లో తన ముందు ఏడుగురిని ప్రవేశపెట్టారని, వారిలో... ఆ రోజు తన ఛాతీపై కూర్చున్న వ్యక్తిని గుర్తించానని రఘురామ స్పష్టం చేశారు. సుమారు గంటపాటు ఈ పరేడ్ జరిగిందని, న్యాయమూర్తి ఎదుట వాంగ్మూలం ఇచ్చానని వివరించారు. సరైన వ్యక్తినే గుర్తించినట్లుగా భావిస్తున్నానని చెప్పారు.

నేను గుర్తించిన వ్యక్తి (తులసిబాబు)చరిత్ర గుడివాడ వాళ్లకే కాదు, పక్కనున్న ప్రకాశం జిల్లా వాళ్లకు కూడా తెలుసు. తులసిబాబుకు కొందరు మద్దతివ్వడం అందరికీ తెలుసు. అతడికి, టీడీపీకి సంబంధం లేదని గుడివాడ వాసులు చెప్పారు. అప్పట్లో సీఐడీ చీఫ్ గా ఉన్న సునీల్ కుమార్ రూమ్ లోకి వెళ్లాలంటే ఎవరైనా పర్మిషన్ తీసుకుని వెళ్లాలి... కానీ, ఇతడు డైరెక్ట్‌గా డోర్ తీసుకుని వెళ్లేవాడు! సునీల్ కుమార్ రూమ్ లోకి ఇతడు ఎంటరైతే, అప్పటికే లోపల ఎవరైనా ఆఫీసర్లు ఉంటే వారు బయటికి వచ్చేయాలి... ఇతను వెయిటింగ్ కూడా చేసేవాడు కాదు... సునీల్‌కుమార్‌కు అత్యంత ఆత్మీయుడని సీఐడీ ఆఫీసంతా చెప్పుకునేవారు. పైగా, ఇతడ్ని లీగల్ అడ్వైజర్ గా కూడా తీసుకున్నట్టు పేపర్లో కూడా వచ్చింది. అతడు దరఖాస్తు చేసుకున్నాడట... మరి సునీల్ కుమార్ ఇతడి క్వాలిఫికేషన్ చూశాడో, ఇతడి పర్సనాలిటీ నచ్చిందో కానీ సెలెక్ట్ చేశాడు" అని వివరించారు.

# నందమూరి బాలకృష్ణకు మంత్రి మండిపల్లి అభినందనలు



హైదరాబాద్ (చైతన్యరథం): అగ్ర కథానాయకుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన సందర్భంగా ఏపీ రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్ లోని నివాసంలో ఆదివారం బాలకృష్ణను మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రి మండిపల్లి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ బాలకృష్ణ దశాబ్దాల తరబడి తన నటనతో కోట్లాది మంది తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుని వారి అభిమానాన్ని సొంతం చేసుకున్నారని కొనియాడారు.



# అసెంబ్లీ సమావేశాలు..
# ఏడాదిలో 75 రోజులైనా జరగాలి

**- త్వరలో ఎమ్మెల్యేలకు శిక్షణా తరగతులు: స్పీకర్ అయ్యన్నపాత్రుడు**



అమరావతి (చైతన్యరథం): ప్రజా సమస్యలపై లోతైన చర్చ జరగాలంటే అసెంబ్లీ సమావేశాలు ఏడాదిలో కనీసం 75 రోజుల పాటు జరగాల్సిన అవసరం ఉందని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర అసెంబ్లీ భవనం వద్ద ఆదివారం జరిగిన వేడుకల్లో స్పీకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన తదుపరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరికీ ముందుగా గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1950 జనవరి 26వ తేదీన మన రాజ్యాంగం అమలులోకి వచ్చి నేటికి 76 వసంతాలు పూర్తయ్యాయన్నారు. మన రాజ్యాంగం దేశ పౌరులందరికీ స్వేచ్ఛ, సమానత్వం, ఆత్మగౌరవం, ఓటు హక్కును కల్పించిందిందన్నారు. ఓటు హక్కు ద్వారా మనకు మనమే ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకునే అధికారాన్ని కూడా రాజ్యాంగం కల్పించిందన్నారు. అంతేగాక మన రాజ్యాంగ నిర్మాతలు దూరదృష్టితో కాలానుగుణంగా ఎదురయ్యే ప్రతి బంధకాలను తొలగించుకునేందుకు రాజ్యాంగాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు రాజ్యాంగాన్ని సవరించుకునే వెసులుబాటు కల్పించారని తెలిపారు. ఆ ప్రకారం ఇప్పటి వరకూ మన రాజ్యాంగాన్ని106 సార్లు సవరించుకున్నామని గుర్తు చేశారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి ఇన్నాళ్ళయినా సమాజంలో పేదరికం, నిరక్షరాస్యత, అవినీతి, అసమానతలు, లింగవివక్ష, ఉగ్రవాదం, మతతత్వం, మాదక ద్రవ్యాల వాడకం, మహిళలపై హింస వంటి అనేక సవాళ్ళు నేడు మనముందు ఉన్నాయన్నారు. వాటిని ఏవిధంగా పరిష్కరించాలనే దానిపై కలిసికట్టుగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా నడుచుకోవాలని హితవు పలికారు. అదే విధంగా ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను పేదలందరికీ చేరేలా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

### పనిదినాలు తగ్గటం ఆందోళనకరం

ప్రస్తుతం ఆందోళన కలిగిస్తున్న విషయం ఏమిటంటే.. రానురాను చట్టసభలు ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల పనిదినాలు తగ్గిపోవడం చూస్తుంటే ప్రజాస్వామ్యం బలహీనమవుతున్నట్లుగా అనిపిస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు అభిప్రాయపడ్డారు. అసెంబ్లీ సమావేశాలు ఏడాదిలో కనీసం 75 రోజుల పాటు జరగాల్సిన అవసరం ఉందని తాను భావిస్తున్నట్టు తెలిపారు. 1983లో ఎన్టీఆర్ సీఎంగా ఉండగా బడ్జెట్ సమావేశాలే 45 రోజుల పాటు జరిగేవని, కొన్ని సందర్భాల్లో అర్ధరాత్రి వరకూ జరిగేవని గుర్తు చేశారు. ఎక్కువ రోజులు చట్ట సభలు జరుపుకోగలిగితే ప్రజా సమస్యలపై మరింత లోతైన చర్చ జరిపి, ప్రజలకు మరింత మేలు చేసేందుకు అవకాశం కలుగుతుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సమాఖ్య స్ఫూర్తిని, రాజ్యాంగ విలువలను కాపాడేందుకు రాజకీయ నేతలను ఒక తాటిపైకి తెచ్చిన నాయకుడు దివంగత ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. ప్రస్తుత 16వ శాసనసభకు 84మంది కొత్తగా ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారని, వారితోపాటు మిగతా శాసనసభ్యులకు సైతం.. శాసన సభ నియమాలు, పద్ధతులపై, సభలో చర్చించే విధానం, వాదనలపై అవగాహన కల్పించేందుకు త్వరలో శిక్షణ తరగతులు నిర్వహించాలని భావిస్తున్నట్టు స్పీకర్ వెల్లడించారు. మాజీ ఉప రాష్ట్రపతి ఎం వెంకయ్యానాయుడు, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వంటి వారిని ఈ శిక్షణా తరగతులకు ఆహ్వానించి చట్టసభల్లో సభ్యులు వ్యవహరించాల్సిన తీరు, ఇతర అంశాలపై ఎమ్మెల్యేలకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కె. రఘురామ కృష్ణరాజు, 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకా దినకర్, మాదిగ కార్పొరేషన్ అధ్యక్షురాలు ఉండవల్లి శ్రీదేవి, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్నకుమార్, అసెంబ్లీ ఉప కార్యదర్శి రాజ్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అందరికీ అందాలి

**- అప్పుడే సమాజంలోని అసమానతలు తొలగుతాయి**
**- శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు**




అమరావతి (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదల సంక్షేమానికి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు ప్రతి పేదవానికి అందినప్పుడే సమాజంలోని అసమానతలు పూర్తిగా తొలగిపోతాయని రాష్ట్ర శాసనమండలి ఛైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అన్నారు. భారత 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ భవనం ప్రాంగణంలో ఆదివారం జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ముందుగా జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం రాగా 1950 జనవరి 26న మన దేశంలో రాజ్యాంగం అమలులోకి వచ్చిందన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 76 వసంతాలు పూర్తయినా సమాజంలో ఇంకా అసమానతలు తొలగిపోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పేదలందరికీ సమగ్రంగా అందేలా ప్రభుత్వాలు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాయని చెప్పారు.

### ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగం

ప్రపంచంలోనే ఉత్తమ రాజ్యాంగంగా నిలిచేలా మన రాజ్యాంగ నిర్మాతలు ఎంతో ముందు చూపుతో అన్ని అంశాలను పరిగణలోనికి తీసుకుని గొప్ప రాజ్యాంగాన్ని మనకు అందించారని ఛైర్మన్ మోషేన్ రాజు పేర్కొన్నారు. ఆనాడు దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు వారి ప్రాణాలను సైతం ఫణంగా పెట్టారని, అలాంటి వారి త్యాగాలను ఎప్పటికీ మరువరాదని హితవు పలికారు. మన రాజ్యాంగంలో ప్రజలందరికీ సమాన అవకాశాలు కల్పించారని, వాటిని ప్రతి ఒక్కరూ అందిపుచ్చుకునే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కుల గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకుని, ఆ హక్కులు సాధించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా అందరికీ విద్య, వైద్యం అందుబాటులోకి వేస్తే సమాజం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తుందని ఛైర్మన్ మోషేన్ రాజు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్న కుమార్, ఉప కార్యదర్శులు రాజ్ కుమార్, సుబ్బారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అమర జవాన్ల త్యాగాలను గుర్తించాలి

**- వారి కుటుంబాల బాధ్యత దేశ ప్రజలందరిదీ**
**- స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఉద్బోధ**
**- 'సలామ్ సైనికా' సినిమా ట్రైలర్ విడుదల చేసిన స్పీకర్**



అమరావతి (చైతన్యరథం): దేశ రక్షణ కోసం అహర్నిశలు శ్రమిస్తున్న మన దేశ సైనికులు, వారి కుటుంబాల సంక్షేమం ఇతివృత్తంగా చిరుగుపాటి క్రియేషన్స్ బ్యానర్ పై చిగురుపాటి సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో నిర్మించిన దేశభక్తి పూరిత 'సలామ్ సైనికా' చిత్రం ట్రైలర్‌ను ఆదివారం రాష్ట్ర అసెంబ్లీ భవనంలో రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సలామ్ సైనిక చిత్రం.. దేశం లోపల, వెలుపల శత్రువులతో పోరాడి వీర మరణం పొందే మన సైనికుల విషయంలో ప్రతి భారతీయుడు ఎటువంటి బాధ్యతతో ఉండాలనే ఇతివృత్తంతో కూడినదని చెప్పారు. శత్రువులతో పోరాడే సమయంలో దురదృష్టవశాత్తు ఎవరైనా సైనికులు చనిపోతే దేశం కోసం వారు చేసిన త్యాగాన్ని గుర్తించి, అలాంటి కుటుంబాలు నిర్లక్ష్యానికి గురి కాకుండా చూడాల్సిన బాధ్యత దేశ పౌరులమైన మనందరిపైనా ఉందనే విషయాన్ని గుర్తుచేసే రీతిలో ఈ చిత్ర నిర్మాణం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సినిమా మొత్తం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే చిత్రీకరించారని, దీనిలో 200 మంది వరకూ కొత్త నటీనటులు నటించారని తెలిపారు. ఈ చిత్రంలో కథానాయకులుగా దేవ్, సాయి, సురేష్ నటించగా కథానాయికలుగా శ్రీభవ్య, సోనీ రెడ్డి నటించారని తెలిపారు. నేడు మన రక్షణ వ్యవస్థ ఎంతో పటిష్టంగా ఉండి దేశ సరిహద్దుకు వెలుపల, లోపల అహర్నిశలు శ్రమించి కాపాడటంతోనే మనం ఇంత ప్రశాంతంగా జీవనం సాగించగలుగుతున్నామని, అందుకు ప్రతి ఒక్కరూ మన సైనిక వ్యవస్థకు ఎల్లప్పుడూ రుణపడి ఉండాలని స్పీకర్ సూచించారు. మన దేశ సైనికులపై రూపొందించిన ఈ సలామ్ సైనికా చిత్రాన్ని సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆదరిస్తారని కోరుకుంటున్నట్టు తెలిపారు.

సలామ్ సైనికా చిత్ర దర్శకుడు చిగురుపాటి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ భారత సైనికులు అహర్నిశలు దేశ రక్షణ కోసం తమ ప్రాణాలను ఫణంగా పెట్టి మనలను కాపాడుతున్నారని, వారికి మన వంతుగా సహాయపడాలనే ఉద్దేశ్యంతో ఈ చిత్రాన్ని రూపొందించినట్టు తెలిపారు. సైనికులు చనిపోయినప్పుడు వారి భార్య, పిల్లలు అనాథలు అవుతున్నారని, వారికి అండగా వుండే బాధ్యత ప్రతీ భారతీయుడు తీసుకోవాలన్నారు సలామ్ సైనిక సినిమాలో ఆ విషయాన్నే తెలియచేశామన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సభాపతి కె. రఘురామ కృష్ణరాజు, 20 సూత్రాల కమిటీ చైర్మన్ లంకా దినకర్, రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి, అసెంబ్లీ సెక్రటరీ జనరల్ ఎస్.ప్రసన్న కుమార్, అసెంబ్లీ అధికారులు, సలామ్ సైనికా చిత్ర ప్రతినిధులు పాల్గొన్నారు.






# పాఠశాలకు కంప్యూటర్లు అందజేసిన మంత్రి సంధ్యారాణి

విజయనగరం, (చైతన్యరథం) :మహాత్మా గాంధీ జాతీయ జ్యోతిరావు బాయి పూలే వెనుకబడిన తరగతుల బాలికల ఆశ్రమ పాఠశాలను మంత్రి సంధ్యారాణి ఆదివారం సందర్శించారు. విజయనగరం రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ 11 కంప్యూటర్లను మంత్రి సంధ్యారాణి ద్వారా పాఠశాలకు అందించారు. పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్‌ను స్వచ్ఛంద సంస్థ సభ్యులతో కలసి మంత్రి సంధ్యారాణి ప్రారంభించారు. విద్యార్థులకు అవసరమైన కంప్యూటర్లను పాఠశాలకు అందించిన రౌండ్ టేబుల్ ఇండియా స్వచ్ఛంద సంస్థ సభ్యులను అభినందించారు. మంత్రి సంధ్యారాణి సాంస్కృతిక నృత్యాలు, యోగాసనాలను తిలకించిన మంత్రి సంధ్యారాణి ఆడపిల్లలు ఇంటినుండి బయటకు వెళ్లినప్పుడు జాగ్రత్తలు చెప్పిన విధంగా మగపిల్లలు కూడా బయటకు వెళ్లినప్పుడు మహిళల పట్ల సోదరి భావంతో వుండాలని, వారిని గౌరవించాలని జాగ్రత్తలు చెప్పాలని మంత్రి సంధ్యారాణి తల్లితండ్రులకు సూచించారు. బాల్యవివాహాలను అరికట్టాలని తల్లితండ్రులకు హితవు పలికారు. సెల్ ఫోన్లను అవసరమైన మేరకే ఉపయోగించాలన్నారు.



సెల్ ఫోన్లతో ఎంత ఉపయోగం వుందో అంతకంటే ఎక్కువగా చెడు ప్రభావం ఉంటుందన్నారు. విద్యార్థులకు మంత్రి సంధ్యారాణి అవగాహన కల్పించారు. పాఠశాలలో పిల్లలకు అందించే ఆహార నాణ్యతను



పరిశీలించారు. భోజనం రుచికరంగా ఉండడంతో పాఠశాల సిబ్బందిని అభినందించారు. విద్యార్థులు చదువుతో పాటు ఆటలలో కూడా రాణించి ఉన్నత స్థానాలలో ఎదగాలని ఆశీస్సులు అందించారు.




# పేదలకు రాజ్యాంగ ఫలాలు

## ◆ జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్

పాడేరు, (చైతన్యరథం) : అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులో గల జిసిసి ఆఫీస్ పరిధిలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు .అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించిన శుభదినం నేడు.కుల, మత, లింగ వర్ణ వివక్ష లేకుండా ప్రజలందరికీ ప్రాథమిక హక్కులను కల్పిస్తూ, ప్రతి పౌరుడు దేశసేవకు, దేశాభివృద్ధికి పాటుపడేల ఉండాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగని రచించారని అటువంటి భారత రాజ్యాంగం"అమలులోకి వచ్చిన రోజే గణతంత్ర దినోత్సవం.ఈ సందర్భంగా స్వాతంత్ర్య కోసం తమ ప్రాణాలను త్యాగం చేసిన అందరినీ స్మరించుకుంటు గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని రాష్ట్ర ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం తో కూడిన సుపరిపాలన అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తూ రాజ్యాంగ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికీ అందించే లక్ష్యంతో నే ప్రభుత్వము ముందుకెళ్తుందని పెద కుటుంబం ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వము పని చేస్తుందని గణతంత్ర వేడుకలకు స్వతంత్ర సామర యోధుల పోరాట స్ఫూర్తిని గుర్తు తచుకోవాలని భారత దేశానికి గొప్ప నాయకుడు డా, బాబా సాహెబ్ అంబేద్కర్ అని రాష్ట్ర జీసీసి చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ సందర్భంగా వారితో జిసిసి డీఎమ్ సింహాచలం, మేనేజర్ బుక్క వెంకటేష్, సూపర్డెంట్ సత్యనారాయణ, సర్పంచ్ లు పాంగి పాండురంగ స్వామి, తమార్ల సత్యనారాయణ, ఎస్ఎస్‌టి సెల్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సాగర సుబ్బారావు, దుంబ్రిగూడ మండల నాయకులు త్రినాధ్, మహేష్, బుక్క జగదీష్, అచ్చిబాబు, రాజు, అలానే నర్సింగ్ విద్యార్థినులు, జీసీసీ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# నేటి నుండి శంబర జాతర

## ◆ ఆలయ పరిసరాల్లో ఏర్పాట్లు

## ◆ భక్తుల రద్దీ దృష్ట్యా ప్రత్యేక సర్వీసులు

మక్కువ (చైతన్యరథం): ఉత్తరాంధ్రుల కొంగు బంగారం. కోర్కెల తీర్చే కల్పవల్లి శంబర పోలమాంబ జాతర ఈనెల 27, 28, 29 తేదీలలో జరగనుంది. ఈ నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. సోమవారం తొలేళ్లు, మంగళవారం సిరిమానోత్సవం, బుధవారం అంపకోత్సవం నిర్వహించనున్నారు. కాగా సిరిమానోత్సవానికి ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుంచి భారీగా భక్తులు తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా సర్వం సిద్ధం చేశారు. కాగా జాతర ఏర్పాట్లను మంత్రి సంధ్యారాణి పర్యవేక్షించారు. ముందుగా వనంగుడి వద్ద అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం అధికారులతో మాట్లాడారు. గ్రామ పెద్దలు, దేవాదాయశాఖ సిబ్బంది పక్కా ప్రణాళికతో వ్యవహరించి జాతరను విజయవంతం చేయాలన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. చదురుగుడి, వనంగుడి క్యూలైన్‌ల వద్ద చలువ పందిళ్లను ఏర్పాటు చేశామని ఈవో వీవీ సూర్యనారాయణ తెలిపారు. ఉచిత దర్శనంతో పాటు రూ.20, రూ.100 ప్రత్యేక, శీఘ్ర దర్శనాలకు క్యూలైన్లు సిద్ధం చేశామన్నారు. భక్తులకు ఉచిత ప్రసాదం అందిస్తామన్నారు.

పోలమాంబ చదురుగుడి, వనంగుడి ఆలయాల వద్ద కేశఖండనశాల, తాత్కాలిక మరుగుదొడ్లు, వస్త్రాలు మార్చే గదుల ఏర్పాటు చేశారు. లడ్డూ ప్రసాదాలను సిద్ధం చేశారు. మరోవైపు పార్వతీపురం ఏఎస్పీ ఓ.దిలీప్‌కుమార్ భద్రతా ఏర్పాట్లను పరిశీలించి సిబ్బందికి సూచనలిచ్చారు. సాలూరు మండలం కందులపదం పొలిమేరలో గుర్తించిన సిరిమానును కొండదొరలు సంప్రదాయం ప్రకారం ఆదివారం గ్రామానికి తీసుకురానున్నారు. మంగళవారం మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పూజారి సిరిమానును అధిరోహిస్తారు.

### జాతరకు వంద ఆర్టీసీ బస్సులు

శంబర పోలమాంబ జాతరకు ఉమ్మడి విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల నుంచి వంద బస్సులను నడపడానికి ఆర్టీసీ కార్యాచరణ సిద్ధం చేసింది. సిరిమానోత్సవం రోజున (ఈ నెల 28న) వంద బస్సులను ఆర్టీసీ నడపనుంది. భక్తుల రద్దీ దృష్ట్యా ఈ నెల 28న సాలూరు, పార్వతీపురం డిపోల నుంచి శంబరకు 25 చొప్పున బస్సులను నడపనున్నారు. విజయనగరం డిపో నుంచి 20, ఎస్.కోట, పాలకొండ, శ్రీకాకుళం-2 డిపోల నుంచి పదేసి చొప్పున ఆర్టీసీ బస్సులను నడపనున్నారు. తొలేళ్లు సందర్భంగా 27న సాలూరు డిపో నుంచి పది, పార్వతీపురం డిపో నుంచి ఐదు బస్సులను నడపనున్నారు. అంపకోత్సవం రోజైన 29న సైతం ఇదే విధంగా బస్సులను నడపనున్నారు. 'సిరిమానోత్సవానికి సాలూరుతో సహా వివిధ డిపోల నుంచి వంద బస్సులు నడపడానికి కార్యాచరణ సిద్ధం చేశాం. భక్తుల రద్దీ అధికంగా ఉంటే అప్పటికప్పుడు మరికొన్ని సర్వీసులను అందుబాటులోకి తెస్తాం.' అని సాలూరు డిపో మేనేజర్ భాస్కరరెడ్డి తెలిపారు.



# అవార్డు అందుకున్న శ్రీకాకుళం జిల్లా కలెక్టర్

శ్రీకాకుళం కలెక్టరేట్, (చైతన్యరథం) : ఉత్తమ ఎన్నికల అధికారిగా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కు అవార్డు లభించింది. 2024 ఓటర్ల జాబితా రూపకల్పనలో, కొత్త ఓటర్ల నమోదు ప్రక్రియలో అత్యుత్తమ పనితీరు కనబరిచినందుకుగాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేశారు. 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు జిల్లాకు చెందిన నలుగురు ఎన్నికల అధికారులు కూడా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు జిల్లా అధికారుల కృషికి గుర్తింపుగా నిలుస్తుందని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సంతోషం వ్యక్తం చేశారు. అవార్డు అందుకున్నవారిలో కలెక్టర్‌తోపాటు సీహెచ్ గణపతి, పలాస, శ్రీకాకుళం బీఎల్‌వోలు ఐ.నీలవేణి, వంజరాపు జగన్నాథరావు, కలెక్టరేట్ సి-సెక్షన్ టెక్నికల్ సపోర్టర్ ఎం.సత్యన్నారాయణ ఉన్నారు.



# కాయకష్టాల కలబోత



◆శెట్టి బలిజల జీవనంపై మంత్రి వాసంశెట్టి వ్యాఖ్యలు

◆ముంబై గణతంత్ర కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి

రామచంద్రపురం, (చైతన్యరథం) : మానవతా విలువలతో మొదటనుంచి కష్టపడే గుణం కలిగిన శెట్టిబలిజ సామాజిక వర్గాల జీవన విధానాలు దేశంలో ఆదర్శమని ఏపీ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు గణతంత్ర దినోత్సవం రోజున ముంబైలోని శెట్టిబలిజ ఆత్మీయ సమావేశంలో మంత్రి పాల్గొన్నారు. ముందుగా జాతీయ జెండాను ఎగురవేసి అనంతరం అక్కడివారిని మంత్రి ఆత్మీయంగా పలకరించారు. శెట్టిబలిజ సామాజిక వర్గానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని మంత్రి వాసంశెట్టి సుభాష్ హామీ ఇచ్చారు. కుల వృత్తులు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో సామాజిక వర్గానికి అందాల్సిన ఫలాలను అందిస్తామని మంత్రి చెప్పారు. మహిళలకు అన్ని రంగాలలో పెద్దపెట వేసేలా తమ వంతు కచ్చితంగా కృషి చేస్తామన్నారు. కష్టపడే నైజాన్ని కలిగి అంచలంచెలుగా ఎదుగుతూ గోదావరి జిల్లాల నుంచి దేశ నలుమూలల వరకు శెట్టిబలిజలు విస్తరించి సామాజిక వర్గ ఖ్యాతిని చాటి చెప్పడం అభినందనీయమన్నారు. కష్టపడే నైజం , విలువలతో కూడిన జీవనం ద్వారానే మనిషి ఏ స్థాయికి అయిన వెళ్లగలరని ముంబైలో జీవిస్తున్న మీ అందరూ ద్వారా నిరూపించారని మంత్రి వారితో చెప్పారు. ముంబైలో శెట్టిబలిజ సమాజ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో సంతోషంగా ఉందని మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. గణతంత్ర వేడుకలను మీ మధ్య జరుపుకోవడం తన జీవితంలో మంచి అనుభూతిగా మిగిలిపోతాయని మంత్రి చెప్పారు. తనపై చూపిన అభిమానం తను ఎప్పటికీ మర్చిపోను అని మంత్రి వాసం శెట్టి సుభాష్ ఆత్మీయ సమావేశంలో శెట్టిబలిజ ప్రజలతో చెప్పారు. ఈ కార్యక్రమంలో శెట్టిబలిజ నాయకులు, మాజీ మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొన్నారు.





# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు ప్రభుత్వ లక్ష్యం

◆ఎంపీ దగ్గుబాటి, ఎమెమ్మెల్యే ముప్పిడి

◆బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవన నిర్మాణానికి శంకుస్థాపన

కొవ్వూరు (చైతన్యరథం): కొవ్వూరు నియోజకవర్గం చాగల్లు మండలం మార్కొండపాడు గ్రామంలో బ్లాక్ పబ్లిక్ హెల్త్ యూనిట్ భవనానికి రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, కొవ్వూరు నియోజకవర్గ శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదివారం శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ హెల్త్ యూనిట్ నిర్మాణం గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రజల ఆరోగ్య భద్రత, అభివృద్ధి తమ ప్రథమ కర్తవ్యమని అన్నారు. మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ ముందుకు సాగుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో టుమెన్ కమిటీ, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి జవహర్ జన్మదిన వేడుకలు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): రాజమహేంద్రవరం పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేలాదిగా ఆయన అభిమానులు, కార్యకర్తలు , నాయకులు జవహర్‌ని కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంప్‌లో పలు పరీక్షలు నిర్వహించి అయిదు వందల మందికి ఉచితంగా మందులు అందచేశారు. అదేవిధంగా వెయ్యి మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాజమహేంద్రవరం రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్యచౌదరి, అనపర్తి నియోజకవర్గ శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు హాజరయ్యారు.

# భారత ప్రజాస్వామ్య పటిష్టతలో రాజ్యాంగం కీలక పాత్ర

◆అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ స్పష్టీకరణ

◆ఘనంగా గణతంత్ర వేడుకలు

అమలాపురం (చైతన్యరథం): స్వేచ్ఛా భారతంలోని ప్రతి పౌరునికి స్వేచ్ఛాయుతమైన జీవనాన్ని ఇవ్వాలన్న సంకల్పంతో రాజ్యాంగ రచన జరిగిందని అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణంలో 76వ గణతంత్ర వేడుకలను జిల్లా యంత్రం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న బ్రిటీషు రాజ్యాంగం లోపభూయిష్టంగా ఉందన్న నేతల అభిప్రాయం, స్వాతంత్ర్య సముపార్జన అనంతరం మన దేశానికి పటిష్టమైన రాజ్యాంగం ఉండాలన్న సంకల్పంతో నూతన రాజ్యాంగ రచనకు సన్నాహాలు ప్రారంభించి. భారత ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, స్వేచ్ఛా, హక్కులు, మౌలిక సదుపాయాలు తదితరాలను దృష్టిలో ఉంచుకుని భారత రాజ్యాంగ రచనకు రూపకల్పన చేశారన్నారు. భారత రాజ్యాంగం ద్వారా భారతదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందన్నారు. శాసనసభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా అతి పెద్ద రాజ్యాంగాన్ని లిఖించారన్నారు. రాజ్యాంగం అంటే దేశానికి ప్రజలకు ప్రభుత్వానికి దిక్సూచి, కరదీపిక లాంటిదన్నారు. ప్రజలందరికీ ప్రాథమిక హక్కులతో పాటుగా ఆర్థిక సామాజిక రాజకీయ న్యాయం చేకూరుతుందన్నారు. తొలుతగా బాలయోగి క్రీడా ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల పేరెడ్





గౌరవ వందనం స్వీకరించారు. సాయుధ పోలీస్ , ఎన్.సి.సి క్యాడెట్ల సాంప్రదాయ కవాతు గౌరవవందనాన్ని ఆయన స్వీకరించారు. తదుపరి జిల్లా అభివృద్ధి, సంక్షేమంపై ప్రగతి సందేశాన్ని వివరించారు. తదుపరి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు విశేషంగా ఆహుతులందరినీ అలరించాయి. ఈ గణతంత్ర వేడుకలలో డాగ్ శాండీ, డాగ్ స్పైడర్ షోలలో డబ్బులు గౌరవ అతిథులను నమస్కరించి చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతిక కార్యక్రమాలైన గేయ నృత్య రూపక, రోప్ మాల్కం ప్రదర్శనలలో గుడిమేల్లంక జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థుల రోప్ మాల్కం ప్రద ర్శనకు ప్రథమ స్థానం, దేశం మనదే గేయ నృత్య రూప కానికి శ్రేయ దివ్యాంగుల పాఠశాలకు ద్వితీయ స్థానం లభించగా జడ్పీహెచ్‌ఎస్ పీ గన్నవరం విద్యార్థులకు ఇదే మన భారతం గేయ నృత్య ప్రదర్శనకు తృతీయ స్థానం లభించింది. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న మిగిలిన టీములకు ప్రోత్సాహక బహుమతులను బహుకరించారు . ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల శకటాలను ప్రదర్శించారు. శకటాల ప్రదర్శనలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు ప్రథమ స్థానం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ శకటానికి ద్వితీయ స్థానం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఉద్యాన శాఖ సంయుక్త శకటానికి తృతీయ స్థానం లభించింది. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 305 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహుకరించారు. భారత రాజ్యాంగంపై ఇటీవల నిర్వహించిన క్విజ్, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, జిల్లా జాయింట్ కలెక్టర్, టీ నిషాంతి, జిల్లా ఎస్పీ బి కృష్ణారావు , అడ్మిన్ ఎస్పీ ప్రసాద్, డిఆర్‌ఓ రాజకుమారి, ఆర్డీవోలు కే మాధవి, పి శ్రీకర్, డి అఖిల, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రముఖ వ్యాఖ్యాత జివిఎస్ సుబ్రహ్మణ్యం, వికాస జిల్లా మేనేజర్ జీ రమేష్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

**కలెక్టర్ కార్యాలయంలో..**

భారత ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయడంలో మన రాజ్యాంగం కీలక పాత్ర పోషిస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషాంతి తెలిపారు. ఆదివారం స్థానిక కలెక్టరేట్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం పురివిప్పిన సుదినం భారత రాజ్యాంగ దినోత్సవమన్నారు. రాజ్యాంగం ప్రజలకు రక్షణ కవచంగా నిలిచిందన్నారు. ప్రతి ఏడాది జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని రాజ్యాంగం పట్ల ఉన్న అపార గౌర వంతో ఘనంగా నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. రాజ్యాంగ నిర్మాతలు మన దేశానికి పార్లమెంటు తరహా ప్రజాస్వామ్యం అందించి ప్రజలే ప్రభువుగా ఉండే ప్రజాస్వామ్యం బాగుంటుందని భావించారన్నారు. 2025 సంవత్సరంలో గణతంత్ర వేడుకలు స్వర్ణ భారతదేశం వారసత్వం పురోగతి ఇతివృత్తంతో నిర్వ హించుకున్నామన్నారు. భారత రాజ్యాంగం ఉనికిలోకి వచ్చి 75 సంవత్సరాలు గడిచిందన్నారు. ఈ సందర్భంగా ఆమె స్వాతంత్ర సమరయోధులను ప్రతిఒక్కరు స్మరించుకోవాలని సూచించారు. అదేవిధంగా స్వర్ణాంధ్ర విజన్ ఏ 2047 సాధనలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ బిఎల్‌ఎన్ రాజకుమారి, పరిపాలనాధికారి కే కాశీవిశ్వేశ్వర రావు, సెక్షన్ సూపరింటెండెంట్లు మురళీకృష్ణ, రమణకుమారి, వికాస జిల్లా మేనేజర్ జి రమేష్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా కార్యాలయంలో గణతంత్ర వేడుకలు

**హాజరైన ఎమ్మెల్యే అరవింద బాబు**

పల్నాడు, (చైతన్యరథం) : నరసరావుపేట పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో 76 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి ఈ కార్యక్రమంలో నరసరావుపేట శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావు రాష్ట్ర డాక్టర్ సెల్ ఉపాధ్యక్షులు కడియాల వెంకటేశ్వరరావు పాల్గొని మహాత్మ గాంధీజీ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు జాతీయ జెండాను ఆవిష్కరించారు జాతీయ గీతాలను ఆలపించారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టీడీపీ జనసేన బీజేపీ కూటమి నేతలు పాల్గొన్నారు..





**తూర్పు ఎమ్మెల్యే కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు**

విజయవాడ, (చైతన్యరథం) : దేశంలో నివసించే ప్రజలందరూ కలిసి మెలిసి స్వేచ్ఛగా, స్వాతంత్ర్యంగా జీవించే హక్కు రాజ్యాంగం ద్వారా మనకు కల్పించారని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ తనయుడు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు గద్దె క్రాంతికుమార్ అన్నారు. అశోక్‌నగర్‌లోని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా జరిగాయి. ముస్లీం నాయకుడు మహమ్మద్ నజీర్ అహ్మద్ జెండను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గద్దె క్రాంతి కుమార్ మాట్లాడుతూ డాక్టర్ బీఆర్. అంబేద్కర్ గొప్ప రాజ్యాంగాన్ని సిద్ధం చేశారన్నారు. 1950 జనవరి 26వ తేది నుంచి రాజ్యాంగాన్ని మన దేశంలో అమలు చేసుకుంటున్నామన్నారు. ప్రపంచంలో కెల్లా అన్నింటిలో మన దేశంలోని రాజ్యాంగం చాలా గొప్పదని అన్నారు. మనదేశంలోని ఉన్నన్ని జాతులు, మతాలు, కులాలు ఎక్కడా లేవని అందరూ కలిసి మెలిసి జీవిస్తూ అందరికి సమాన హక్కులు రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ కల్పించారని చెప్పారు. అందరూ రాజ్యాంగాన్ని చదివి అర్థం తెల్సుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, శాయినా బుజ్జి, మహమ్మద్ ఖలిక్, మహమ్మద్ ఇబ్రహీం, చలసాని రమణ, ఎల్.బాబు , కొండేటి వెంకట్రావు , నడికుప్పల రవి, ఫతావుల్లా, రాజమహంతి రమాదేవి, రాజనాల పవన్, తదితరులు పాల్గొన్నారు.కంకిపాడు మండలం దావులూరు గ్రామానికి చెందిన సభ్యులు నేడు నియోజకవర్గ కార్యాలయం నందు తెలుగుదేశం పార్టీలో చేరడంతో వారికి పసుపు కండువా కప్పి సాదరంగా ఆహ్వానించినపెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ బోడే ప్రసాద్ గారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి నాటికి నీటి ఎద్దడి నివారిస్తాం

**◆ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య**



జగ్గయ్యపేట, (చైతన్యరథం) : మున్సిపల్ శాఖ మంత్రి ఆదేశాల మేరకు ఆదివారం జగ్గయ్యపేట పట్టణాన్ని మున్సిపల్ ఈఎన్‌సీ మరియన్నపరిశీలించారు. అనంతరం జగ్గయ్యపేట మున్సిపల్ ఆఫీసులో ఈఎన్‌సీ ఇతర అధికారులతో కౌన్సిలర్లతో కలిసి కూర్చొని సమస్యను ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మున్సిపల్ కౌన్సిలర్లు వివరించారు. జగ్గయ్యపేట పట్టణం లో పలు సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలు, పైప్ లైన్లు టీడ్కో ఇళ్లపై నిన్న మున్సిపల్ శాఖ మంత్రినారాయణకి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య వినతి పత్రం అందజేసిన సంగతి తెలిసిందే.! వెంటనే మంత్రి ఆదేశాల ప్రకారం మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తో కలిసి జగ్గయ్యపేట పట్టణాన్ని పరిశీలించారు. ముందుగా స్థానిక హెడ్ వాటర్ వర్క్స్ పరిశీలించి జగ్గయ్యపేట పట్టణానికి కృష్ణా జలాలు ప్రజలకు చేరువయ్యేలా పైప్ లైన్ వ్యవస్థ మార్చాలని, స్థానిక డిప్యూటీ ఇంజనీర్ వారిని ఆదేశించారు. అలాగే ఎన్నో సంవత్సరాల క్రితం వేసిన పైపులైన్లు ప్రతిసారి మరమ్మత్తులకు గురవుతున్న కారణంగా హెడ్ వాటర్ వర్క్స్ నుంచి మెయిన్ రోడ్డు వరకు పైపులైన్ మార్చుటకు ఎస్టిమేషన్లు వెంటనే తయారు చేయాలని, దానికి కావాల్సిన నిధులను ఏర్పాటు చేసేలా మంత్రిగారి దృష్టి కి తీసుకెళ్తామని తెలియజేశారు. ప్రతి ఇంటికి కుళాయి అందుబాటులో ఉండటమే కాకుండా మంచి నీరు అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారని తెలియజేశారు.



*76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గుంటూరు టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ*





# మాట నిలబెట్టుకున్న దాతలు

**◆అభినందించిన ఎమ్మెల్యే**

విజయవాడ, (చైతన్యరథం) : సెంట్రల్ నియోజకవర్గంలోని 62 వ డివిజన్‌లో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ స్వచ్ఛంద సంస్థ వారు 2024 సెప్టెంబర్ లో 63,62 డివిజన్ లకు సంబంధించి విజయవాడ వరదల లో ప్రకృతి విపత్తుల బాధితులకు సహాయం చేయడానికి ముందుకు వచ్చి ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో వరదలలో నష్టపోయిన చిరు వ్యాపారులకు తోపుడు బళ్ళు, మహిళలకు కుట్టు మిషన్ లు, కూరగాయల బళ్ళు, సెలూన్ షాప్ వారికి అవసరమైన సామాగ్రి, కిళ్ళి కొట్టు వారికి పచారి సామాన్లు, అలాగే టిఫిన్ బళ్ళు ఇడ్లీ పాత్రలు, కళాయిలు గ్యాస్ పొయ్యిలు, సైకిల్ షాప్ మరియు మోటారు సైకిల్ మెకానికులకు కావలసినటువంటి సామాన్లు రెండు గాలి మోటార్లు , ఇస్త్రీ బళ్ళు ఇస్త్రీ పెట్టెలు వంటివి అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో నిత్యం పేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులను పంపిణీ చేస్తూ ఉంటుందని, ద్వాక్రా సంఘాల ద్వారా ఎంతోమంది మహిళలకు ఉచితంగా శిక్షణ అందించి కుట్టు మిషన్లు, విపత్కర సమయాలలో అందిస్తారని, విజయవాడ వరద సమయంలో ఎన్నో ఇబ్బందులకు గురైనటువంటి ప్రజలకు ఆనాడు కూడా యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ వారు ప్రకాష్ నగర్ లో తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి సేవా కార్యక్రమాలు నిర్వహించి ఎంతోమందికి ఆహారం, నీ రు, పాలు, బిస్కెట్లు, బ్రెడ్ ప్యాకెట్లు ఇతర అవసరమైనటువంటి సరుకులను అందజేశారన్నారు. ఈరోజు కూడా నియోజకవర్గంలోని నాయి బ్రాహ్మణులకు కావలసినటువంటి కుర్చీలను, సెలూన్లకు కావలసినటువంటి సామాన్లను, ఏసీ మిషన్లను, అందించి ఇంతమంది కి తిరిగి జీవనోపాధి కల్పించడం అనేది చాలా సంతోషమని, ఆనాడు వరదల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం చేస్తా అన్న సహాయాన్ని నేడు చేస్తూ మాట నిలబెట్టుకున్నటువంటి ఈ సంస్థను బొండా ఉమా అభినందించి భవిష్యత్తులో కూడా ఈ సేవా సంస్థ వారు ఎన్నో మంచి మంచి కార్యక్రమాలు చేసి ప్రజలకు తోడుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సీఈవో రేఖ శ్రీనివాస్, యాజమాన్యం భారత్ మెరుగు, రాములు, ప్రశాంత్, రమేష్ తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు తొట్టెంపూడి ఉదయ్ శంకర్, కార్పొరేటర్ పైడి తులసి, డివిజన్ ఇంచార్జ్ పైడి శ్రీను, బత్తుల కొండ, బుల్లెద్దుల రవిచంద్ర, మీసాల రామకృష్ణ, లబ్బా వైకుంఠం, మోతుకూరి కాసిం, చీర బోయిన రాజా, సాయి, మోదుగుల గణేష్, తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెగా మెడికల్ క్యాంపు విజయవంతం

**◆డాక్టర్లను అభినందించిన ఎమ్మెల్యే ఉమ**

విజయవాడ, (చైతన్యరథం) : సెంట్రల్ నియోజకవర్గం లోని 33వ సత్యనారాయణపురం శివాలయం దగ్గర శ్రీ సీతారామ కళ్యాణ మండపంలో వేద హాస్పెటల్ వారు నిరుపేదలకు ఏర్పాటుచేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంప్, ఉచిత మందులను ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు గారు పాల్గొని అనుభవం కలిగిన వైద్యులతో పేదలకు పరీక్షలు చేపించి ఉచితంగా మందులను అందించారు. ఈ సందర్భంగా బొండా ఉమా గారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం వేదా హాస్పటల్ ఆర్థోపెడియన్ వెన్ను సంబంధిత, దంత పరీక్షలు ఆయుర్వేద వైద్యం తో పాటు చిన్న పిల్లల వైద్య నిపుణులతో పరీక్షలు అన్నీ నిర్వహించి ఉచితంగా మందులు అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క హాస్పటల్ వారు అలోపతి అయినా, హోమియోపతి అయిన వారు లాభాలు ఆశించకుండా ప్రజలకు ఇటువంటి సేవలు చేస్తూ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అప్పుడే, హాస్పిటల్స్ పైన ప్రజలకు ఒక నమ్మకం వస్తుందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరు వైద్య పరీక్షలు చేపించుకొని ఉచితంగా మందులను తీసుకోవాలని కోరుతూ ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన %ణతీ%. జగదీష్, శేష సాయి, గురుమూర్తిని బొండా ఉమ అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు నాలం కోటేశ్వరరావు, గార్లపాటి విజయ్ కుమార్, బదేటి ధర్మారావు, చిలువేరి శ్రీనివాస్, కలర్స్ రామకృష్ణ, శ్రీను, నాగయ్య, ధనలక్ష్మి, భాను, సుబ్బారావు, శ్రీనివాస మూర్తి, సెంకర సాయి రమణమూర్తి రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.









# అంబేద్కర్ ఆశయాలే కూటమి లక్ష్యాలు

### ◆డాక్టర్ డోలా బాల వీరాంజనేయస్వామి

ఒంగోలు, (చైతన్యరథం) :రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే డా. బి. ఆర్ అంబేద్కర్ ఆశయమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాల వీరాంజ నేయస్వామి అన్నారు. ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా ప్రకాశం జిల్లా తూర్పు నాయుడుపాలెంలోని తన క్యాంపు కార్యాలయంలో మంత్రి జాతీయ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే దేశ ప్రజలకు స్వేచ్ఛ, స్వతంత్రం. రాజ్యాంగ ప్రతి ఫలాలు సమాజంలోని అట్టడుగు వారికీ అందాలన్నదే అంబేద్కర్ ఆశయం. అంబేద్కర్ ఆశయాలకనుగణంగా కూటమి పాలన సాగుతోంది. వైసీపీ 5 ఏళ్ల పాలనంతా రాజ్యాంగ ఉల్లంఘన, చట్టధిక్కరణతో అంబేద్కర్ ని అవమానించారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి, ప్రజల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం పాటుపడుతోందని మంత్రి తెలిపారు.

#### దేశ ఔన్నత్యాన్ని కాపాడాలి

దగదర్తి, (చైతన్యరథం) : దగదర్తి జిల్లా పరిషత్ హై స్కూల్లో ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దగదర్తి మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు మాలేపాటి సుధాకర్, మాలేపాటి భానుచందర్ హాజరయ్యారు. ముందుగా జండా వందనం సమర్పించి చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. పాఠశాల యాజమాన్యం మాలేపాటి సుధాకర్, భానును శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాలేపాటి భానుచందర్ విద్యార్థులకు తన సొంత నిధులతో బహుమతులను




అందించారు. విద్యార్థులను ఉద్దేశించి మాలేపాటి భానుచందర్ మాట్లాడుతూ భావి భారత పౌరులుగా ఎదగాలని, భారత రాజ్యాంగం పట్ల నిజమైన విశ్వాసం కలిగి భారతదేశ ఔన్నత్యాన్ని పెంపొందించేలా మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో దగదర్తి మండల టీడీపీ యూనిట్ ఇంచార్జ్ కంచర్ల కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు గోపాల్, మనోహర్ మరికొంతమంది పాల్గొన్నారు.

#### ఒంగోలులో గణతంత్ర వేడుకలు

ఒంగోలు (చైతన్యరథం): ఒంగోలు నగరంలో పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో జిల్లా యంత్రాంగం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా జెండా ఎగురవేసి వందనం చేశారు. ఈ వేడుకల్లో ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్‌రావు, గర మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ గోపాలకృష్ణ, నగర



కమిషనర్ వెంకటేశ్వర్లు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

#### తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు గొల్ల నరసింహ ఆధ్వర్యంలో

తిరుపతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు తిరుపతి పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు గొల్ల నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జాతీయ జండాను ఆవిష్కరించారు. అనంతరం నరసింహ యాదవ్ మాట్లాడుతూ.. మన కోసం మనం పరిపాలించుకునేందుకు అంబేద్కర్ చైర్మన్‌గా జాతీయ రాజ్యాంగ రచనా కమిటి ఏర్పడి రాజ్యాంగాన్ని రచించి దేశానికి అందించారని తెలిపారు. పౌరులందరికీ సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం కల్పించే దిశగా రాజ్యాంగం రూపొందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్సి మునికృష్ణ, ఊక విజయ్‌కుమార్, సుబ్బరామయ్య, వెంకటరత్నం, చిత్తూర్ రవిశంకర్, చెంగయ్య, లోకనాథం, మురళి, సురేష్ పురుషోత్తం, గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

# బాలకృష్ణకు పురస్కారం.. తెలుగువారికి గర్వకారణం

### ◆కోటంరెడ్డి సంధ్య స్పందన



నెల్లూరు, (చైతన్యరథం) : తెలుగు చలనచిత్ర రంగంలో ట్రెండ్ సెట్టర్ గా నిలిచిన నందమూరి బాలకృష్ణకు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డు అందజేయడం తెలుగు జాతి గర్వించదగ్గ విషయమని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి సతీమణి కోటంరెడ్డి సంధ్య పేర్కొన్నారు. నర్తకి సెంటర్లోని స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేశారు. నర్తకి సెంటర్లో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చిన టీడీపీ నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున జై బాలయ్య అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతం సందడిగా మారింది. కోటంరెడ్డి సంధ్య మీడియాతో మాట్లాడుతూ బాలకృష్ణ 50 ఏళ్ల చిత్ర పరిశ్రమలో ఎన్నో అద్భుత విజయాలను, పురస్కారాలను అందుకున్నారని ఆమె వెల్లడించారు. రాజకీయ, సేవా రంగాలలో మకుటం లేని మహారాజుగా వెలుగొందుతున్నారని కొనియాడారు. బాలకృష్ణ అభిమానులకు తెలుగుదేశం పార్టీ నేతలకు ఈ క్షణం మరుపు రానిదంటూ వ్యాఖ్యానించారు. బాలకృష్ణకు పద్మ భూషణ్ అవార్డు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. స్వర్గీయ నందమూరి తారక రామారావుకి భారతరత్న అవార్డు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో బాలకృష్ణ అభిమాన సంఘ నాయకులు వై రవి, మాజీ కార్పొరేటర్ పిట్టి సత్య నాగేశ్వరావు, కువ్వారపు బాలాజీ, నగర అధ్యక్షులు మామిడాల మధు, క్లస్టర్ ఇంచార్జి జహీర్, అంచురి జానకి, శ్రీనివాసులు నాయుడు,,నాగేంద్ర, పెంచల నాయుడు, మహేంద్ర రెడ్డి, ఆకుల హనుమంతు రావ్, పసుపులేటి మల్లికార్జున్, తంబీ సుజన్, రమణయ్య నాయుడు, వైవీ గురు, పెంచల బాబు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## వడ్డె శ్రీరాములు నాయుడుకు ఘనంగా నివాళులు

దగదర్తి, (చైతన్యరథం) : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు వడ్డె శ్రీరాములు నాయుడు మొదటి వర్ధంతి సందర్భంగా దగదర్తిలోని వారి స్వగృహంలో జరిగిన కార్యక్రమానికి మాజీ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ మాలేపాటి రవీంద్రనాయుడు, దగదర్తి మండలటీడీపీ యువ నేత మాలేపాటి భాను హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వడ్డే శ్రీరాములు పార్టీకి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వీరితోపాటు నాయకులు మాలేపాటి సుధాకర్, దగదర్తి మండల టీడీపీ యూనిట్ ఇంచార్జ్ కంచర్ల కృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు తాళ్లూరు సుధాకర్, గోపాల్, మనోహర్, దయాకర్, మోహన్ మరియు అత్యధిక సంఖ్యలో టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

# డాక్టర్ నూకసానికి సన్మానం

### ◆అనుభవాలు, అనుభూతులు పంచుకున్న సహచరులు

ఒంగోలు, (చైతన్యరథం): ఒంగోలు నగరంలోని సరోవర్ హెూటల్‌లో ఆదివారం శింగరాయకొండ మండలం ఊళ్ల పాలెం పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. పూర్వ విద్యార్థులు తమ సహచరుడు డాక్టర్ నూకసాని బాలాజీని సహచరులు ఘనంగా సత్కరించారు. ఈ సమ్మేళనంలో, తమ జీవిత అనుభవాలను పంచుకున్నారు. 1972-77 కాలంలో సోషల్ మాస్టర్‌గా విధులు నిర్వహించిన వెంకటేశ్వరావును కూడా సన్మానించారు. తన ప్రసంగంలో, డాక్టర్ నూకసాని బాలాజీ తమ పాఠశాల, గురువుల ప్రాధాన్యతను వివరించారు తమ విద్యాకాలంలో సొంతం చేసుకున్న జ్ఞానం, నైతిక విలువలు తమ జీవితంలో ఎలా సహాయపడ్డాయో తెలియజేశారు. భవిష్యత్తులో, పూర్వ విద్యార్థులు ఒక సంఘంగా ఏకమై, సమాజం యొక్క అభ్యుదయం కోసం కృషి చేయాలని నిర్ణయించుకున్నారు. వారి లక్ష్యం పేద ప్రజలకు సహాయం అందించడం మరియు రాబోవు తరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో కోసూరి రామ్మూర్తి, కృష్ణారావు, సూర్యనారాయణ, కొమ్మని గజపతిరావు, అజయ్ సంపత్ కుమారి తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# వడ్డెర కుల ఆత్మగౌరవాన్ని చాటిన వడ్డే ఓబన్న

◆ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు స్పష్టీకరణ

◆సమరయోధుడు వడ్డే ఓబన్న విగ్రహావిష్కరణ



మడకశిర (చైతన్యరథం): మడకశిర మండలం, ఆమిదాల గొంది పంచాయితీ, ఎఆర్ రొప్పం గ్రామంలో ఆదివారం వడ్డెర సంఘం ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు, వడ్డెర కుల బాంధవుల ఆరాధ్య నాయకుడు వడ్డే ఓబన్న విగ్రహాన్ని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్. రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎస్. రాజు మాట్లాడుతూ.. తెల్ల దొరల అక్రమ పన్ను వసూళ్లపై తిరగబడిన అగ్గి బరాటా, రవి అస్తమించని బ్రిటీష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన రేనాటి వీరుడు, తెలుగు ప్రజలు గర్వించదగిన తొలి తరం స్వాతంత్ర్య సమరయోధుడు వడ్డే ఓబన్న అని కొనియాడారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చెందిన వడ్డే ఓబన్న వంటి స్వతంత్ర సమరయోధుల విగ్రహాలను ఏర్పాటు చేసి, భావితరాలకు వారి చరిత్రను తెలియజేసే బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో వడ్డెర కులస్తులను గుర్తించి వారికి పనిముట్లను, భవన నిర్మాణ కార్మికుల లైసెన్స్‌లను ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో వడ్డెర సోదరులకు అనేక పదవులు వచ్చాయని తెలిపారు. వడ్డెర కులస్థుల సంక్షేమానికి, వారి సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో పావగడ ఎమ్మెల్యే వెంకటేష్, రాష్ట్ర వడ్డెర సంఘం నాయకులు దేవేళ్ళ మురళి, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, టీడీపీ సత్యసాయి జిల్లా అధ్యక్షులు అంజనప్ప, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, ఆయకట్టుచైర్మన్ రఘురాం, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు, అక్కంపల్లి బాబు, సర్పంచ్ నాగరాజు, ప్రధాన కార్యదర్శి రంగే గౌడ్, యూనిట్ ఇంచార్జ్ రామచంద్ర, నరసే గౌడ్, భాస్కర్ రెడ్డి, సుధప్ప, సిద్ధప్ప, దానకర్ణ ,రవి, వడ్డెర సంఘం కుల బాంధవులు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# బాలకృష్ణ సేవలకు తగిన గుర్తింపు

◆పద్మభూషణ్ పట్ల ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్‌రెడ్డి హర్షం

పుట్టపర్తి (చైతన్యరథం): 76వ రిపబ్లిక్ డే వేడుకల సందర్భంగా కేంద్రం ప్రకటించిన ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారానికి ఎంపికైన తెలుగు ప్రజల సినీహీరో , హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నందమూరి బాలకృష్ణకు పద్మభూషణ్ అవార్డు రావడం తెలుగు ప్రజలందరికీ ఎంతో గర్వకారణమన్నారు. భారతీయ కళా ప్రపంచంలో తెలుగు ప్రజల ప్రతిభకు ఇదే నిదర్శనం అన్నారు . తెలుగు సినీ రంగంలో బాలకృష్ణ చూపించిన అపారమైన అద్భుత ప్రదర్శనతో పాటు నిత్యం ప్రజాసేవలోనూ చూపిన నిబద్ధతకు ఈ అవార్డు ప్రత్యేక గుర్తింపుగా అందరి హృదయాల్లో నిలిచిపోతుందని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు.





# ఘనంగా గణతంత్ర దినోత్సవం

రాప్తాడు (చైతన్యరథం): 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధులను స్మరించుకున్నారు.

**మడకశిర టీడీపీ ఇన్‌చార్జ్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో..**

మడకశిర (చైతన్యరథం): మడకశిర తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం 76వ గణతంత్ర వేడుకలు తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ, జిల్లా మైనార్టీ సెల్ భక్తార్ సాబ్, క్లస్టర్ ఇంచార్జ్ నాగరాజు,కౌన్సిలర్లు ఉమాశంకర్, హనుమంతు, శ్రీనివాసులు, బలరం మేఘన రమేష్ ,సీనప్ప, వెంకట లక్ష్మమ్మ, తెలుగు యువత తిమ్మరాజు, నరసింహారెడ్డి, మీడియా కోఆర్డినేటర్ రవి, నాగరాజు, బాబు, హాస్పిటల్ కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, గంగాధర్, డీలర్లు,అన్ని అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే సింధూర రెడ్డి**

పుట్టపర్తి (చైతన్యరథం): 76వ గణతంత్ర వేడుకల సందర్భంగా పుట్టపర్తి టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి జెండా



వందనం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ప్రజాప్రతినిధులు నాయకులు రామాంజనేయులు , సామకోటి ఆదినారాయణ శ్రీరామ్ రెడ్డి , పీసి గంగన్న, బెస్త చలపతి ,పుల్లప్ప, నాగేంద్ర, శంకర్ ,లోకేష్ ,గంగాధర్ నాయుడు ,జయప్రకాష్ , బెకరీ నాయుడు, టీడీపీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**హిందూపురం ఎంపీ బి.కె పార్థసారధి కార్యాలయంలో**

పెనుకొండ (చైతన్యరథం): పెనుకొండ పట్టణంలోని మడకశిర రోడ్డులో గల హిందూపురం పార్లమెంట్ సభ్యుల కార్యాలయంలో 76వ గణతంత్ర దినోత్సవం ఘనంగా న్విహించారు. హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి.కె పార్థసారధి సతీమణి బి కే కమలమ్మ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమరజీవి సేవలు మరువలేనివి

◆ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ నివాళి

◆పొట్టి శ్రీరాములు నూతన విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే

మైదుకూరు (చైతన్యరథం): మైదుకూరు పట్టణంలోని మార్కెట్ కూడలిలో పునర్నిర్మించిన పొట్టి శ్రీరాములు నూతన విగ్రహాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదివారం ఆవిష్కరించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా ఆధ్వర్యంలో ఆర్యవైశ్యులు ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్‌కు స్వాగతం పలికి శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదుకూరు నియోజకవర్గం ప్రజలు తనను ఎమ్మెల్యేగా గెలిపించారని, వారికి అభివృద్ధి చేసి చూపించాలనే తపన ఉందన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఆవిష్కరించడం సంతోషంగా ఉందన్నారు. పొట్టి శ్రీరాములు సేవలు మరువలేనివి అన్నారు. విగ్రహాన్ని అత్యంత తక్కువ సమయంలో ఏర్పాటు చేసిన పట్టణ అధ్యక్షుడు దాసరి బాబును అభినందించారు. విగ్రహం దగ్గర లైటింగ్ సిస్టం కూడా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తమ కోరిక మేరకు పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని ఏర్పాటు చేయడం పట్ల ఆర్యవైశ్య సభ అధ్యక్షులు సూరిశెట్టి ప్రసాద్ గుప్తా, ఉపాధ్యక్షులు నరసింహ, కార్యదర్శి దరిసా సునీల్కుమార్, కోశాధికారి వెంకటసుబ్బయ్య, కమిటీ సభ్యులు మహిళా సంఘం సభ్యురాళు ఎమ్మెల్యేకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు నేతి రెడ్డెయ్య, దొంతు వెంకట సుబ్బయ్య, సుబ్రహ్మణ్యం, వెంకటేశ్వర్లు, శ్రీధర్ , రామకృష్ణ, ఆర్యవైశ్య మహిళలు, టీడీపీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# కన్నులపండువగా గణతంత్ర వేడుకలు

కడప (చైతన్యరథం): నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో అత్యంత వైభవంగా 76వ భారత దేశ గణతంత్ర వేడుకలను జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్‌ల ఆధ్వర్యంలో కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 9 గంటలకు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి, పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండా పతాకావిష్కరణ గావించి సెల్యూట్ చేశారు. జిల్లా ఎస్పీ ఈజీ అశోక్ కుమార్‌తో కలిసి మైదానంలో పెరేడ్‌ను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం వివిధ ప్లాటూన్లు మార్చ్ ఫాస్ట్ నిర్వహించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు చేస్తున్న తీరు పట్ల ప్రజలకు సందేశమిచ్చారు. అనంతరం గణతంత్ర వేడుకల సందర్భంగా "రక్షణ శాఖ వారి డాగ్ షో" జిల్లా ప్రజలను ఎంతో ఉత్సాహ భరితంగా ఆకట్టుకుంది. డాగ్ షో కార్యక్రమం ఉత్సవాలకే ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పోలీస్ శాఖలోని క్లూస్ టీంలో అత్యంత కీలకపాత్ర పోషించే డాగ్స్ జిల్లాకు సేవలందించడం జిల్లా రక్షణ శాఖకే గర్వకారణంగా చెప్పవచ్చు అన్నారు.









# అంగరంగ వైభవంగా గణతంత్ర వేడుకలు

- జెండా ఆవిష్కరించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ముఖ్య అతిథిగా హాజరైన ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా 76వ గణతంత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ వేదికగా జరిగిన ఈ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. సైనిక బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. త్రివిధ దళాలు సంయుక్తంగా ఒక శకటాన్ని తీసుకురావడం ఈసారి ప్రత్యేకత. వేడుకల్లో ప్రధాని నరేంద్ర మోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధనడ్, కేంద్ర మంత్రులు తదితరులు పాల్గొన్నారు. ఎప్పటిలాగే గణతంత్ర వేడుకల్లో నిర్వహించిన పరేడ్ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఈ పరేడ్‌లో ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల శకటాలు అందర్నీ ఆకట్టుకున్నాయి. కాగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన ఏటికొప్పాక బొమ్మల శకటం మాత్రం ఈ పరేడ్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సాధారణ కర్రతో తయారు చేసే ఈ ఏటికొప్పాక బొమ్మలు.. ఆంధ్రప్రదేశ్ కీర్తిని విశ్వవ్యాప్తం చేసిన సంగతి అందరికీ తెలిసిందే.

ఈ బొమ్మలను చూసి దేశ ప్రధాని నరేంద్ర మోదీ సైతం పులకించారు.



ఇక టీ-90 భీష్మ ట్యాంక్, బ్రహ్మోస్ క్షిపణి వంటి అత్యాధునిక సైనిక హార్డ్‌వేర్‌లతో పాటు స్వదేశీ తయారీ యుద్ధ ట్యాంకులు, విమానాలను సైతం ఈ పరేడ్‌లో ప్రదర్శించారు. అలాగే ఈ వేడుకల సందర్భంగా ఎంఐ 17 వీ 5 హెలికాప్టర్లను ప్రదర్శించారు. 129 హెలికాప్టర్ యూనిట్‌కు చెందిన ఈ హెలికాప్టర్లు కర్తవ్యపథ్ మీదుగా జెండాలతో విహరించి.. అందరిని ఆకట్టుకొన్నాయి.

ఇక ఈ ఏడాది 'స్వర్ణిమ్ భారత్: విరాసత్ ఔర్ వికాస్' (సువర్ణ భారతం: వారసత్వం, అభివృద్ధి) థీమ్‌తో రిపబ్లిక్ డే పరేడ్‌ను నిర్వహించారు. ఈ పరేడ్‌లో మొత్తం 31 శకటాలు, 18 మార్చింగ్ కంటింజెంట్లు, 15 బ్యాండ్లు పాల్గొన్నాయి. ఇవి కాకుండా అదనంగా దాదాపు 5 వేల మంది



కళాకారులు 45 నృత్యరీతులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ఇండోనేషియాకు చెందిన 152 మంది సాయుధ దళాల సభ్యులు ఈ ప్రత్యేక కవాతులో పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్‌కు చెందిన 148 మంది మహిళా కవాతు బృందం ఈ రిపబ్లిక్ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. జనవరి 29వ తేదీన విజయ్ చౌక్‌లో నిర్వహించే బీటింగ్ రిట్రీట్ కార్యక్రమంతో ఈ రిపబ్లిక్ వేడుకలు ముగియనున్నాయి. ఇక ఈ రిపబ్లిక్ డే వేడుకలను వీక్షించేందుకు దాదాపు 10 వేల మంది ప్రత్యేక అతిథులు హాజరయ్యారు. యాంటీ డ్రోన్ వ్యవస్థలు, ఆర్మీ హెలికాప్టర్లు, భద్రతా సిబ్బంది ఈ పరేడ్‌ను డేగ కన్నుతో గస్తీని నిర్వహించాయి.

# అందరి దృష్టినీ ఆకర్షించిన మోదీ తలపాగా!



న్యూఢిల్లీ: గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని ఆదివారం దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ధరించిన తలపాగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఎరుపు, పసుపు కలగలిసిన వర్ణంతో ప్రత్యేకంగా ఉంది.

రాజస్థాన్ సంస్కృతికి ప్రతీకగా ఆయన 'సఫా'ను ధరించారు. ఏటా స్వాతంత్ర్య, గణతంత్ర వేడుకలకు ప్రధాని మోదీ విభిన్నమైన తలపాగాలు ధరించి హాజరవుతారు. దేశంలోని వివిధ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించేలా ఆయన జాగ్రత్త తీసుకొంటారు. 2024 గణతంత్ర వేడుకల్లో కుంకుమ, గులాబీ, తెలుపు, పసుపు రంగులతో కూడినది మోదీ ధరించారు. ఇది గుజరాత్ సంస్కృతికి అద్దంపట్టింది.

2023లో మహారాష్ట్రకు చెందిన 'ఫెటా'.. 2022లో రిపబ్లిక్ డే వేడుకల్లో ఉత్తరాఖండ్‌కు చెందిన టోపీని ధరించారు. 2021లో గుజరాత్‌లోని జావమ్‌నగర్ సంస్కృతిని ప్రతిబింబించే 'హలారీ పగీ' ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇది సాంస్కృతిక వారసత్వ ప్రాముఖ్యాన్ని మాత్రమే కాకుండా.. ప్రాంతీయ హస్తకళల నైపుణ్యాన్ని కూడా తెలియజేస్తుంది. 2020లో గణతంత్ర వేడుకల్లో కుంకుమ రంగులోని 'బందేజ్ తలపాగాను ధరించారు. ఇది రాజస్థాన్, గుజరాత్ ప్రాంతాల సంస్కృతిని ప్రతిబింబించింది.



## అట్టారీ-వాఘా సరిహద్దుల్లో
# ఆకట్టుకున్న బీటింగ్ రీట్రీట్

అమృత్‌సర్: భారత 76వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకుని ఆదివారం పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లోని అట్టారీ-వాఘా సరిహద్దుల్లో భారత సైనికులు ఘనంగా బీటింగ్ రీట్రీట్ కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఏడాది జనవరి 26న బీఎస్‌ఎఫ్ జవాన్‌లు బీటింగ్ రీట్రీట్ నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ సందర్భంగా ఆర్మీ జవాన్‌లు వివిధ విన్యాసాలను ప్రదర్శిస్తారు. అట్టారీ-వాఘా సరిహద్దు భారత్-పాకిస్థాన్ దేశాలకు బార్డర్. ప్రతి ఏడాది ఆగస్టు 15, జనవరి 26న భారత సైనికులు సరిహద్దును తెరుస్తారు. భారత్-పాకిస్థాన్ సైనికులు ఒకరినొకరు విష్ చేసుకుంటారు. అనంతరం బీఎస్‌ఎఫ్ జవాన్‌లు వివిధ విన్యాసాలను ప్రదర్శిస్తారు. ఏటా ఈ బీటింగ్ రీట్రీట్‌ను వీక్షించేందుకు పంజాబ్ నుంచి జనం భారీగా తరలివస్తారు. అట్టారీ-వాఘా సరిహద్దుల్లో బీటింగ్ రీట్రీట్ ఎంతగానో ఆకట్టుకుంది.

# కనీస మద్దతు ధర ఇవ్వాల్సిందే

- రైతుల డిమాండ్
- పలుచోట్ల ట్రాక్టర్లతో ర్యాలీ

చండీగఢ్: మద్దతు ధర ఇవ్వాలంటూ ఆదివారం రిపబ్లిక్ డే సందర్భంగా రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు. తమ పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)పై కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గణతంత్ర దినోత్సవం రోజున కేంద్రానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా ట్రాక్టర్లతో రైతులు నిరసన తెలపాలని సంయుక్త కిసాన్ మోర్చా జనవరి 8న పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో ఆదివారం పంజాబ్, హర్యానాతోపాటు పలు రాష్ట్రాల్లో రైతులు ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించారు.

కాగా, 2024 ఫిబ్రవరి 13 నుంచి పంజాబ్, హర్యానా సరిహద్దులోని ఖనౌరిలో రైతులు నిరసన కొనసాగిస్తున్నారు. పంటలకు కనీస మద్దతు ధరతోపాటు రుణ మాఫీ, రైతులు, కార్మికులకు పెన్షన్లు, 2021లో లఖింపూర్ ఖేరీ హింసా బాధితులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. కేంద్రం తమ డిమాండ్లను నెరవేర్చకపోతే 2020 నుంచి 2021 వరకు ఢిల్లీ సరిహద్దుల్లో చేపట్టిన నిరసనల కంటే పెద్దఎత్తున దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని సంయుక్త కిసాన్ మోర్చా తాజాగా హెచ్చరించింది.



## కోల్‌కతా రిపబ్లిక్ డే పరేడ్‌లో ప్రత్యేకం
# ఆకట్టుకున్న రోబో డాగ్స్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్ రాజధాని కోల్‌కతాలో ఆదివారం జరిగిన రిపబ్లిక్ డే పరేడ్‌లో ఆర్మీకి చెందిన రోబో డాగ్స్ ప్రత్యేకంగా ఆకట్టుకున్నాయి. మల్టీ యుటిలిటీ లెగ్డ్ ఎక్విప్‌మెంట్ (మూలే)గా పేర్కొన్న రోబోటిక్ డాగ్‌కు సంజయ్ అని పేరుపెట్టారు. ఈ రోబో డాగ్స్ మెట్లతోపాటు కొండలను నిటారుగా ఎక్కగలవు. జీవ, రసాయన, అణు పదార్థాలను పసిగట్టే సెన్సార్లు కలిగి ఉన్నాయి. నిఘాతో పాటు బాంబులను గుర్తించి వాటిని నిర్వీర్యం చేయడం వంటి సేవల కోసం ఈ రోబో డాగ్స్‌ను ఆర్మీ వినియోగిస్తున్నది. 15 కిలోల బరువును ఇవి మోస్తాయి. అలాగే -40 డిగ్రీల నుంచి 55 డిగ్రీల సెల్సియస్ వరకు తీవ్ర ఉష్ణోగ్రతల్లో కూడా ఇవి పని చేస్తాయి. ఆర్మీలోని వివిధ యూనిట్లలో సుమారు వంద వరకు రోబో డాగ్స్ ఉన్నట్లు అధికారులు తెలిపారు.



# ప్రభుత్వ వ్యయాలపై నియంత్రణ

### ◆ట్రంప్ కీలక నిర్ణయాలు



ట్రంప్ పదవి చేపట్టిన నాటి నుంచి ప్రభుత్వ వ్యయాలు తగ్గించే పనిని చురుగ్గా ముందుకు తీసుకెళుతున్నారు. తాజాగా ఆ దేశంలో పన్నులు వసూళ్లు చేసే ఇంటర్నెల్ రెవెన్యూ సర్వీస్‌లో కొత్తగా చేరిన 90 వేల మంది ఏజెంట్లను సరిహద్దులకు పంపనున్నట్లు ఆయన ప్రకటించారు. ఈ విషయాన్ని లాస్ వేగాస్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రస్తావించారు.

“వారిలో 88 వేల మందికి ఉద్యోగాలు ఇవ్వడమో.. లేదా నియమించుకొనేందుకు ప్రయత్నించడమో చేశాం. ఇప్పుడు వారిని తొలగించడమో.. లేదా సరిహద్దులకు పంపడమో చేసేందుకు ప్లాన్ చేస్తున్నాం. వారికి తుపాకులు ఇచ్చి బోర్డర్స్‌కు పంపడమే సరైన పని అనుకొంటాను” అని వ్యాఖ్యానించారు.

ట్రంప్ రెండోసారి అధికారం చేపట్టిన కొన్ని గంటల్లోనే ఫెడరల్ ఉద్యోగుల నియామకాలను 90 రోజులపాటు స్తంభింపజేస్తూ ఆదేశాలు జారీ చేశారు. జాతీయ భద్రత, ప్రజారక్షణ విభాగాలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు. కానీ, ఇంటర్నల్ రెవెన్యూ సర్వీస్ విభాగం మాత్రం ట్రంప్ కార్యవర్గం, డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫీషియన్సీ ఆదేశాలు ఇచ్చే వరకు ఆపేయాల్సిందే.

మరోవైపు ట్రంప్ సరికొత్త ఎక్స్‌టర్నల్ రెవెన్యూ ఆఫీసును ప్రారంభిస్తున్నారు. విదేశాల నుంచి పనులు ఇతర మార్గాల్లో వచ్చే ఆదాయాలను అదే వసూలు చేస్తుంది. తాజాగా అమెరికాలో కొత్త ప్రభుత్వం కెనడా, మెక్సికోలపై భారీగా టారీఫ్‌ను విధించనుంది. వీటిని కూడా ఆ కార్యాలయమే చూసుకోనుంది.

మరోవైపు అమెరికా ఫెడరల్ ప్రభుత్వానికి చెందిన డైవర్సిటీ, ఇన్‌క్లూజన్ ప్రోగ్రామ్‌లను నిర్వీర్యం చేస్తూ ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆర్డర్స్‌పై సంతకం చేశారు. ఈ నేపథ్యంలోనే సిబ్బంది నిర్వహణ కార్యాలయం మెమో విడుదల చేసింది. దాని ప్రకారం.. డైవర్సిటీ, ఈక్విటీ, ఇనక్లూజన్ (డీఈఐ) సిబ్బంది అందరినీ బుధవారం సాయంత్రం 5 గంటల్లోగా (అమెరికా కాలమానం ప్రకారం) వేతనంతో కూడిన సెలవుపై పంపించాలని సంబంధిత ఏజెన్సీలకు ఆదేశాలు అందాయి. ఈ విభాగాలకు చెందిన అన్ని వెబ్ పేజీలను కూడా ఈ గడువులోగా తొలగించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. అదే సమయంలో డీఈఐ శిక్షణను తక్షణమే ముగించాలని ఆదేశించిన విషయం తెలిసిందే.



# బైడెన్ ఆపినా.. ట్రంప్ ఇచ్చారు!

### ◆ఇజ్రాయెల్‌కు బాంబుల సరఫరాకు గ్రీన్ సిగ్నల్

గాజాలో విధ్వంస తీవ్రతను తగ్గించేందుకు గత బైడెన్ సర్కారు తీసుకొన్న నిర్ణయాన్ని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పక్కన పెట్టారు. ఇజ్రాయెల్‌కు 2 వేల పౌండ్ల బరువున్న బాంబులను అమెరికా సరఫరా చేసేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ విషయాన్ని శ్వేతసౌధం వర్గాలు ఆంగ్ల వార్తా సంస్థకు వెల్లడించాయి. రానున్న రోజుల్లో దాదాపు 1,800 ఎంకే–84 బాంబులను ఇజ్రాయెల్‌కు సరఫరా చేయనున్నారు. వీటిని బంకర్ బస్టర్లు అని కూడా అంటారు. ట్రంప్ నిర్ణయాన్ని ఇప్పటికే పెంటగాన్ ప్రతినిధులు టెల్‌అవీవ్ వెల్లడించారు. గతంలో ఈ బాంబులను జనావాసాలపై వాడుతున్నారని ఆందోళనలు వ్యక్తం కావడంతో బైడెన్ వీటిని నిలిపేశారు. దీంతో అవి గోదాముల్లోనే ఉండిపోయాయి. ఈ నిర్ణయంతో ఇరు దేశాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఇజ్రాయెలే స్వయంగా దేశంలో ఈ బాంబులను తయారు చేసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు కొన్ని రక్షణ సంస్థలకు కాంట్రాక్టులు కూడా ఇచ్చింది. వాస్తవానికి గతంలో అమెరికానే దాదాపు 10 వేలు ఎంకే–84లను ఇజ్రాయెల్‌కు సరఫరా చేసింది. అమెరికాలో ఇజ్రాయెల్ రాయబారి మైక్ హెర్జోగ్ ఇటీవల స్పందిస్తూ.. బైడెన్ నిర్ణయాన్ని ట్రంప్ రద్దు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాజాగా ఎంకే–84 సరఫరాను పునరుద్ధరిస్తూ అమెరికా నిర్ణయం తీసుకొంది.



# గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకుంటాం..

### ◆డెన్మార్క్ ప్రధానికి ట్రంప్ బెదిరింపులు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్ష పదవి చేపట్టిన కొన్ని రోజులకే డొనాల్డ్ ట్రంప్.. ఇతర దేశాలపై బల ప్రదర్శనకు దిగుతున్నారు. గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునేందుకు డెన్మార్క్ ప్రధాని మెటె ఫ్రెడెరిక్సన్‌పై ట్రంప్ బెదిరింపులకు పాల్పడ్డాడని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. డెన్మార్క్‌ను సుంకాలతో శిక్షిస్తానని ట్రంప్ ఫోన్‌కాల్‌లో హెచ్చరించినట్టు ఆ కథనం పేర్కొన్నది. ఇటీవల వీరిద్దరి మధ్య 45 నిమిషాల పాటు సాగిన ఫోన్ కాల్ సంభాషణలో అధ్యక్షుడు ట్రంప్ తన అభిప్రాయాలను ఘాటైన స్వరంతో వినిపించారని సంబంధిత అధికారులు చెబుతున్నారు.

గ్రీన్‌లాండ్‌పై ట్రంప్ మాటల్ని డెన్మార్క్ ప్రధాని తోసిపుచ్చటంతో, ట్రంప్ మాటల ధోరణి వేరే విధంగా మారిందని, ఒక దశలో బెదిరింపులకు పాల్పడ్డారని ఆ అధికారులు పేర్కొన్నారు. ఇద్దరి మధ్యా వాగ్వాదం కూడా చోటుచేసుకుందని, గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకునే విషయంలో తాము సీరియస్‌గా ఉన్నామని ట్రంప్ చెప్పినట్టు సమాచారం. అయితే దానిని అమ్మడంపై తమకు ఎలాంటి ఆసక్తి లేదని డెన్మార్క్ ప్రధాని సమాధానమిచ్చారట. ఫోన్‌కాల్‌లో ట్రంప్ సంభాషించిన తీరుకు తాము దిగ్భ్రాంతికి గురయ్యామని అధికారులు వెల్లడించారు. డెన్మార్క్ తిరస్కరణతో అమెరికా నుంచి ప్రతీకార చర్యలు ఉండొచ్చని అభిప్రాయపడ్డారు.

# విద్యార్థి పర్మిట్లను 10 శాతం తగ్గించిన కెనడా

### ◆వరుసగా రెండో ఏడాదీ కోత

ఒట్టావా: కెనడా వరుసగా రెండో ఏడాదీ అంతర్జాతీయ విద్యార్థులకు జారీ చేసే పర్మిట్ల సంఖ్యను తగ్గించనుంది. గృహ, ఆరోగ్యం, ఇతర సేవలు అందించడంలో పాలకులు రాజకీయంగా, ప్రజా బాహుళ్యం నుంచి తీవ్ర ఒత్తిళ్లను ఎదుర్కొంటున్న క్రమంలో దాని నుంచి బయటపడటానికి ఈ చర్య చేపట్టినట్టు స్థానిక వార్తా సంస్థలు తెలిపాయి. ఈ ఏడాది 4,37,000 అంతర్జాతీయ విద్యార్థి పర్మిట్లను జారీ చేయాలని ఆ దేశ వలస శాఖ నిర్ణయించింది. 2024తో పోలిస్తే ఇది 10 శాతం తక్కువ. జనాభా సంఖ్య పెరిగిపోవడంతో కెనడాలో ఇండ్ల లభ్యత సమస్య తీవ్రమైంది. 2023లో ఆ దేశం పరిమితికి మించి 6,50,000 విద్యార్థి పర్మిట్లను జారీ చేసింది. దీంతో మౌలిక సదుపాయాలు, ప్రజా సేవలపై ప్రభావం పడి, దేశ ప్రజల నుంచి ప్రతికూలత రావడంతో ప్రధాని జస్టిన్ ట్రూడో విద్యార్థుల పర్మిట్ల సంఖ్యను తగ్గిస్తూ వస్తున్నారు. విద్యార్థుల పర్మిట్ల జారీకి సంబంధించి నిబంధనలను కూడా కఠినతరం చేశారు.

# లాస్ ఏంజెల్స్‌ను కరుణించిన వరుణుడు

### ◆ఓ వైపు ఊరట.. మరోవైపు ఆందోళన



వాషింగ్టన్: అమెరికాలోని లాస్ ఏంజెల్స్‌లోని వేల భవనాలు, భారీ విస్తీర్ణంలో అడవులు కార్చిచ్చుకు కాలి బూడిదై పోతున్నాయి. ఈ ప్రభావాన్ని తగ్గించేందుకు అగ్నిమాపక బృందాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న వేళ వరుణుడు కరుణించాడు. కార్చిచ్చు ప్రభావిత దక్షిణ కాలిఫోర్నియాలో ఈ సీజన్‌లో తొలి వర్షం నమోదైంది. కొత్తగా మంటలు చెలరేగకుండా ఇది దోహదం చేయనున్నట్లు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో కాలిపోయిన కొండ ప్రాంతాల నుంచి వచ్చే విషపూరిత బూడిద ప్రవాహం కొత్త సమస్యలు తెచ్చి పెట్టే ప్రమాదముందనే ఆందోళన మొదలైంది.

అగ్ని ప్రభావిత ప్రాంతాల్లో వృక్షాలను తొలగించడం, ధ్వంసమైన రోడ్లను బాగుచేయడం వంటి పనుల్లో లాస్ ఏంజెలెస్ కౌంటీ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఇదే సమయంలో ఈ ప్రాంతంలో వర్షం కురవనుందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కార్చిచ్చు ప్రభావిత ప్రాంతాల్లో శనివారం రాత్రి చిన్నపాటి వర్షం మొదలుకాగా.. మరో మూడు రోజులు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ పరిణామంతో కొన్ని వారాలుగా ఉక్కిరిబిక్కిరి అవుతోన్న అనేక ప్రాంతాలు ఊపిరి పీల్చుకుంటున్నాయి.

మరోవైపు కొండ ప్రాంతాల్లో క్లౌడ్ బరస్ట్ సంభవిస్తే శిథిలాలు, బూడిద వంటివి దిగువ ప్రాంతాలను ముంచెత్తే ప్రమాదం ఉందని, ఇందుకోసం సంసిద్ధంగా ఉండాలని నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. ముఖ్యంగా కార్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, బ్యాటరీలు, భవన నిర్మాణ సామగ్రి, ఫర్నీచర్లతో పాటు ఇతర వస్తువుల్లో ఉండే రసాయన పదార్థాలు, ఆస్బెస్టాస్, ప్లాస్టిక్, సీసం వంటివి పర్యావరణంపై తీవ్ర ప్రభావం చూపనున్నాయనే ఆందోళన మొదలైంది. దీంతో ఈ కాలుష్య కారకాల ప్రభావాన్ని తగ్గించేందుకు స్థానిక ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు సిద్ధమైంది.

# ఉక్రెయిన్‌కు అమెరికా బాసట

### ◆ట్రంప్‌నకు జెలెన్‌స్కీ థ్యాంక్స్

వాషింగ్టన్: విదేశాలకు అగ్రరాజ్యం అందించే అన్ని రకాల సాయాలను 90 రోజులపాటు నిలిపేస్తూ కార్యనిర్వాహక ఆదేశాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంతకం చేసిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం తమ దేశానికి అమెరికా సైనిక సహాయాన్ని ఆపలేదని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ పేర్కొన్నారు. కష్టసమయంలో సానుకూల నిర్ణయం తీసుకున్నందుకు అగ్రరాజ్యానికి కృతజ్ఞతలు తెలిపారు. “ప్రస్తుతం ప్రపంచ దేశాలకు సాయాలను ఆపేస్తున్నట్లు అమెరికా ప్రకటించడంతో నేను ఆందోళనకు గురయ్యాను. కానీ, భగవంతుడి దయవల్ల మాకు అందించే ఆయుధాలను అగ్రరాజ్యం ఆపలేదు” అని జెలెన్‌స్కీ అన్నారు.

కాగా, రష్యాతో యుద్ధంలో ఉక్రెయిన్ తన సైనిక అవసరాల్లో 40 శాతం అమెరికాపైనే ఆధారపడింది. ఇప్పటికే 725 మిలియన్ డాలర్ల ప్యాకేజీ, 988 మిలియన్ డాలర్ల సామగ్రిని అందజేస్తామని మాజీ అధ్యక్షుడు బైడెన్ గతంలో ఉక్రెయిన్‌కు హామీ ఇచ్చారు. వాషింగ్టన్ నుంచి కీవ్ 2022 నుంచి ఇప్పటి వరకు 62 బిలియన్ డాలర్లు ఆయుధాలు, ఇతర సాయం అందించారు. ఉక్రెయిన్‌కు మరో 500 మిలియన్ డాలర్ల ఆయుధసాయం అందిస్తున్నట్లు కొన్నాళ్ల క్రితం నాటి రక్షణ మంత్రి ఆస్టిన్ ప్రకటించారు.

దాదాపు మూడేళ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్ యుద్ధానికి ముగింపు పలుకుతానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. ఇటీవల ఆయన మాట్లాడుతూ యుద్ధం అనేది అసలు మొదలే కాకూడదని.. తాను అధ్యక్షుడిగా ఉంటే ఉక్రెయిన్‌లో సంక్షోభం వచ్చేది కాదని అన్నారు. త్వరలోనే



దీనికి ముగింపు పలుకుతానని హామీ ఇచ్చారు. కీవ్‌లో శాంతి ఒప్పందంపై చర్చలకు రష్యా రాకపోతే.. ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు.

## అమెరికా రక్షణ మంత్రిగా పీట్ హెగ్సే

వాషింగ్టన్: ఉత్కంఠభరిత ఓటింగుతో అమెరికా రక్షణ శాఖ మంత్రిగా పీట్ హెగ్సే (44)ను సెనేట్ ధ్రువీకరించింది. లైంగికదాడులు, విచ్చలవిడి మద్యపానం, నిధులు దుర్వినియోగం తదితర విషయాల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయనకు పెంటగన్ నేతృత్వ బాధ్యతలు అప్పగించాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతిపాదించారు. 100 మంది సభ్యులున్న సెనెట్‌లో హెగ్సేకు అనుకూలంగా 50, వ్యతిరేకంగా 50 ఓట్లు వచ్చాయి. దీంతో ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ తనకున్న ఓటుహక్కును వినియోగించుకుని గట్టెక్కించారు. ఉపాధ్యక్షుడు ఇలా ఓటు వేయడం ఇది రెండోసారి. 2017లో అప్పటి ఉపాధ్యక్షుడు మైక్పెన్స్ ఇలా ఓటువేశారు.